# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం – మననేత్రం

Follow

పేజీలు 8

శుక్రవారం, జూన్ 16, 2023

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## బాసర ట్రిపుల్ ఐటీలో.. మరో విద్యార్థిని మృతి

**అర్ధరాత్రి హాస్టల్‌పై నుండి పడి దుర్మరణం**

**మృతిపై వీసీ, అధికారుల విభిన్న వివరణలు**

**2 రోజుల క్రితమే ఓ విద్యార్థిని ఆత్మహత్య**



బాసర/నిర్మల్ టౌన్/నిర్మల్, జూన్ 15: నిర్మల్ జిల్లాలోని బాసర ట్రిపుల్ ఐటీలో విద్యార్థుల వరుస మరణాలు కలకలం రేపుతున్నాయి. రెండు రోజుల క్రితమే యూనివర్సిటీలో దీపిక అనే విద్యార్థిని బాత్ రూంలో కిటికీకి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకోగా.. ఆ ఘటనను మరువక ముందే అనుమానాస్పద స్థితిలో హాస్టల్ భవనం పై నుంచి మరో విద్యార్థిని చనిపోవడం ఆందోళన కలిగిస్తోంది. ఇద్దరు విద్యార్థినులు కూడా ప్రీ యూనివర్సిటీ కోర్సు(పీయూసీ) మొదటి సంవత్సరం చదువుతున్నారు. బుధవారం అర్ధరాత్రి 2 గంటల ప్రాంతంలో సిద్దిపేట జిల్లా గజ్వేల్‌కు చెందిన లిఖిత(17) హాస్టల్ భవనం నాలుగో అంతస్థు నుంచి

- మిగతా 2వ పేజీలో

## నీతి నిజాయితీకి మారు పేరు కుప్పం ప్రజలు: చంద్రబాబు



రాష్ట్రంలో కుప్పం నియోజకర్గం అంటే ఒక గౌరవం ఉందని దాన్ని కాపాడుకోవాలని చంద్రబాబు అన్నారు. టీడీపీలో చేరిన డా.సురేశ్ తండ్రి దొరస్వామి తాను ఒకేసారి అసెంబ్లీలో అడుగుపెట్టినట్లు ఆయన గుర్తు చేశారు. వైసీపీ నాలుగేళ్ల పాలనలో రాష్ట్రాన్ని నాశనం చేశారని చంద్రబాబు మండిపడ్డారు. నీతి నిజాయితీకి మారు పేరు కుప్పం ప్రజలన్నారు. కాని నేడు రౌడీలు పేట్రేగిపోతున్నారని మండిపడ్డారు. తన దగ్గర రౌడీయిజం చెల్లదని వార్నింగ్ ఇచ్చారు. తీవ్ర వాదులపై పోరాడిన పార్టీ, రౌడీలను తుదముట్టించిన పార్టీ టీడీపీ అని పేర్కొన్నారు. కుప్పంలో వైసీపీ గూండాలు బహిరంగా ఒక వ్యక్తిపై దాడులు చేయటాన్ని వీడియోలో చూసి చలించిపోయానన్నారు. అసలు వాళ్లు మనుషులా, రాక్షసులా అని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు.

## ట్రిపుల్ ఐటీలో వరుస సంఘటనలు బాధాకరం

### మంత్రి సబితా ఇంద్రారెడ్డి



వికారాబాద్: బాసర ట్రిపుల్ ఐటీలో వరుస సంఘటనలు బాధాకరమని విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రరెడ్డి అన్నారు. వికారాబాద్ జిల్లా కేంద్రంలోని గ్రంథాలయం ఆవరణలో నూతనంగా నిర్మించిన రీడింగ్ రూం ను మంత్రి గురువారం ప్రారంభించారు. మంత్రి మాట్లాడుతూ మొన్న జరిగిన విద్యార్థి మృతిపై కమిటీ వేశాం. విచారణ కొనసాగుతోంది. ఈ రోజు జరిగిన ఘటనలో ఇంకా పూర్తి సమాచారం లేదు. పూర్తి సమాచారం తెచ్చుకున్న తర్వాత మీడియా సమావేశం అన్ని విషయాలను వెల్లడిస్తామని అన్నారు. ఏదిఏమైనా విద్యార్థులు సమన్వయం పాటించి ఆత్మహత్యలకు పాల్పడవద్దని అన్నారు.

## రియల్ టాక్

### డైలీ KK కాలమ్

ఓట్లొ స్తే నోట్ల కట్టోస్తది
గొంతులోకి మందోస్తది
ప్రచారంలో కూలి గిటుతది
కడుపాకలి చల్లపడుతది

పోలింగ్ న జేబునిండా నోట్లట
నిఖార్సైన డెమోక్రసికీ తూట్లట
గిట్ల నీతి మాటలు చెప్పెటోల్ల జాడ
పోలింగ్ కాడ కనిపియ్యదు ఏడ

“”వాళ్ళు మేడలు దిగి రావడం నాస్తి
మాతోటే పోలింగ్ శాతం జాస్తి””!!

– కత్తెరశాల కుమారస్వామి
కవి, రచయిత, జర్నలిస్టు

# బీఆర్ఎస్‌పై... బీజేపీ 'ఐటీ'!?




- నేతలపై ఐటీ దాడుల వెనుక బీజేపీ ఉందా
- ఎన్నికల వేళ ఐటీ దాడులతో బలపడుతున్న అనుమానాలు

### ముందస్తు హెచ్చరిక

ఐటీ దాడుల విషయంలో వినిపిస్తున్న మరో అభిప్రాయం.. బీఆర్ఎస్ అధినేత సహా నేతలందరికీ బీజేపీ ముందస్తు హెచ్చరికలుగా భావించొచ్చు అనేది. ఎన్నికల వేళ ఏ మాత్రం వ్యతిరేకంగా వ్యవహరించినా.. కేంద్ర సంస్థలతో దాడులు చేయించి.. దారిలోకి తెచ్చుకోగలమనే హెచ్చరికను బీఆర్ఎస్‌కు బీజేపీ పంపినట్లుగా భావించొచ్చని అంటున్నారు.

హైదరాబాద్: అరవై బృందాలు, నాలుగు వందల మంది అధికారులు.. రెండు రోజుల పాటు సోదాలు.. రూ. కోట్ల విలువలైన ఆస్తుల పత్రాలు డాక్యుమెంట్ల స్వాధీనం. గత రెండు రోజుల్లో బీఆర్ఎస్ నేతల ఇళ్లలో ఐటీ సోదాల కోణంలో అధికారిక సమాచారం. అయితే.. ఈ దాడుల వెనుక బీజేపీ హస్తం ఉందని.. కేంద్రంలో అధికార బీజేపీ ఆదేశాల మేరకే బీఆర్ఎస్ నేతల ఇళ్లలో ఐటీ దాడులు జరిగాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఇలాంటి దాడులు జరగడంతో ఈ అనుమానాలు బలపడుతున్నాయి.

### ఆర్థిక మూలాలను దెబ్బ కొట్టేలా

హైదరాబాద్‌లో జరిగిన ఐటీ సోదాలను పరిశీలిస్తే.. భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి, మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డితోపాటు, బీజేపీ నుంచి బీఆర్ఎస్‌లోకి వెళ్లిన మాధవ్ ఇళ్లలో సోదాలు జరిగిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో అక్రమ సంపాదన, ఆదాయం పన్నులో చూపని ఆదాయం, ఆస్తులను స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ రూ. వందల కోట్లలో ఉంది. ఈ నేపథ్యంలో.. నేతల ఆర్థిక మూలాలను దెబ్బకొట్టే వ్యూహంలో భాగంగా.. పక్కా ప్లాన్‌తో బీజేపీ పార్టీనే ఈ దాడుల వెనుక ఉందనే ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. ఆర్థిక మూలాలను దెబ్బకొడితే.. వచ్చే ఎన్నికల సమయానికి సదరు నేతలు డీలా పడి పోటీలో వెనుకబడతారని తద్వారా తాము ప్రయోజనం పొందచ్చనే ఆలోచనతోనే బీజేపీ ఈ తరహా వ్యూహాలకు తెరతీసినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

### మైండ్ గేమ్

బీఆర్ఎస్ నేతలపై దాడుల వెనుక బీజేపీ మైండ్ గేమ్ కూడా ఉందనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. బీఆర్ఎస్ నేతలపై దాడులు చూసి.. మిగతా నేతలు ఆందోళనకు గురవడం ఖాయమని.. దీన్ని ఆయుధంగా మలచుకుని బీఆర్ఎస్ పార్టీలో కీలకంగా ఉన్న ఇతర నేతలను తమ దారికి తెచ్చుకోవడం కూడా బీజేపీ ప్లాన్‌గా పలువురు వర్ణిస్తున్నారు. ఇదే విషయం పలు రాష్ట్రాల్లో రుజువైందని, తమిళనాడు, గుజరాత్, రాజస్థాన్‌లలో విపక్ష పార్టీలపై జరిగిన దాడులే ఇందుకు నిదర్శనమనే అభిప్రాయాలు కూడా వినిపిస్తున్నాయి.

### కంటి మీద కునుకు లేకుండా చేయడం

ఐటీ దాడులతో బీఆర్ఎస్ అధినేతకు కూడా కంటి మీద కునుకు లేకుండా చేయడం కూడా మరో ప్లాన్‌గా విశ్లేషకుల అభిప్రాయం. 'తమ పార్టీ నేతల ఇళ్లలో కేంద్ర సంస్థల దాడులు, ఇతర చర్యల కారణంగా కేసీఆర్ కచ్చితంగా డిస్ట్రబ్ అవుతారు. ఈ క్రమంలో పార్టీ కార్యకలాపాల కంటే.. వీటిని తిప్పి కొట్టేందుకు, నాయకులను కాపాడుకునే విషయంపై ఎక్కువ సమయం వెచ్చించే అవకాశం ఉంది. ఈ సమయాన్ని తాము సద్వినియోగం చేసుకుని.. పొలిటికల్‌గా ముందుకు దూసుకుపోవచ్చు అనేది బీజేపీ ఆలోచన' అని విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

### ఇతర పార్టీలో ఆశ్చర్యం

బీఆర్ఎస్ నేతల ఇళ్లపై ఐటీ దాడుల విషయంలో ఇతర పార్టీల నేతలు ఆశ్చర్యం వ్యక్తమవుతోంది. బీఆర్ఎస్, బీజేపీ మధ్య రహస్య ఒప్పందం కుదిరిందని.. అందుకే ఇటీవల కాలంలో బీజేపీపై కేసీఆర్ విమర్శనాస్త్రాలు సంధించట్లేదనే ఆరోపణలు వినిపిస్తున్న సంగతి తెలిసిందే. అయితే దీనికి భిన్నంగా.. బీఆర్ఎస్ నేతల ఇళ్లలో సోదాలకు బీజేపీనే కారణమనే అనుమానాలపై ఆశ్చర్యం వ్యక్తమవుతోంది. అయితే ఈ దాడులను కూడా ఒక డ్రామాగా ఇతర పార్టీల నేతలు వర్ణిస్తున్నారు.

### నోరు పెగిల్చితే దాడులు

బీఆర్ఎస్ నేతలపై దాడుల విషయంలో వ్యక్తమవుతున్న మరో అభిప్రాయం.. బీజేపీకి వ్యతిరేకంగా ఎవరు నోరు విప్పినా.. దాడులతో భయభ్రాంతులకు గురి చేయడం ఆ పార్టీకి అలవాటే అనేది. తాజాగా దాడులు జరిగిన

- మిగతా 2వ పేజీలో



## యూత్ డిక్లరేషన్ పై దిశానిర్దేశం

ఉప్పల్, జూన్ 15:(వాయిస్ టుడే న్యూస్): యూత్ డిక్లరేషన్ పై ప్రజల్లో భరోసా నింపండి, ఉప్పల్ నియోజకవర్గం నేతలకు సూచించిన రేవంత్ రెడ్డి యూత్ డిక్లరేషన్ ను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. యూత్ డిక్లరేషన్ తో కలిగే ప్రయోజనాలపై భరోసా నింపాలని సూచించారు. ఉప్పల్ నియోజకవర్గంలో ఏ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మందుముల పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో రేపటి నుంచి చేపట్టనున్న భరోసా యాత్రకు సంబంధించిన కరపత్రం ఆవిష్కరణ గురువారం రేవంత్ రెడ్డి చేతులమీదుగా జరిగింది. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి ఉప్పల్ నేతలకు యూత్ డిక్లరేషన్ పై దిశానిర్దేశం చేశారు. యూత్ డిక్లరేషన్ ఉన్న ప్రతి అంశం ప్రతి ఒక్కరికీ చేరవేయడమే లక్ష్యంగా భరోసా యాత్ర సాగాలని సూచించారు. భరోసా యాత్రలో ప్రతి ఇంటికి యూత్ డిక్లరేషన్ ను చేరవేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రజల్లో ఉండాలని సూచించారు.



## రైతులు బలహీనులు కాదు.. దేశాన్ని నడుపుతున్న బలమైన శక్తులు

**బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు**

నాగ్‌పూర్: దేశమంతా తెలంగాణ మోడల్ అమలయ్యే వరకు పోరాడుతూనే ఉంటానని బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పునరుద్ఘాటించారు. దేశంలోని ప్రతి గ్రామానికి, ప్రతి గల్లీకి వెళ్లి తెలంగాణ పథకాలు వివరిస్తాం అని స్పష్టం చేశారు. భారతదేశంలో మార్పునకు మహారాష్ట్ర నుంచే నాంది పలకాలని పిలుపునిచ్చారు. మహారాష్ట్ర నాగ్‌పూర్‌లో బీఆర్ఎస్ పార్టీని ప్రారంభించిన సందర్భంగా అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు.

రైతులు బలహీనులు కాదు.. దేశాన్ని నడుపుతున్న బలమైన శక్తులు అని కేసీఆర్ ప్రశంసించారు. రైతులను అవమానించే వారికి తగిన శాస్తి తప్పదని హెచ్చరించారు. దేశానికి అన్నం పెట్టే రైతు పార్లమెంట్‌లో చట్టాలు చేయలేడా? అని ప్రశ్నించారు. దేశంలో 48 శాతం మంది రైతులే ఉన్నారు. వ్యవసాయానికి ప్రాధాన్యత ఇస్తే 60 శాతం మందికి ఉపాధి

- మిగతా 2వ పేజీలో

వాయిస్ టుడే
హైదరాబాద్
శుక్రవారం 16 జూన్ 2023

## బాసర ట్రిపుల్ ఐటీలో మరో విద్యార్థిని మృతి

(మొదటి పేజీ తరువాయి)

కింద పడింది. గమనించిన ట్రిపుల్ ఐటీ సిబ్బంది వెంటనే ఆమెను క్యాంప్‌సలోని ఆస్పత్రికి.. తర్వాత భైంసాకు తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో.. నిర్మల్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా.. అప్పటికే లిఖిత మృతి చెందింది. భవనం పై నుంచి పడటంతో ఆమె వెన్నుపూసకు బలమైన గాయాలయ్యాయి. కాగా, లిఖిత మృతికి కారణాలు స్పష్టంగా తెలియడం లేదు. ఆమె యూట్యూబ్ చూస్తూ ప్రమాదవశాత్తు భవనం సైడ్ వాల్ పై నుంచి కింద పడిందని, విద్యార్థినిది ఆత్మహత్య కాదని వీసీ వెంకటరమణ ప్రకటించారు. మరోవైపు, కుక్కలు వెంట పడటంతో లిఖిత భయంతో భవనం పైకెక్కిందని, అక్కడి నుంచి కింద పడిపోయిందని వర్సిటీ అధికారులు చెబుతున్నారు. లిఖిత ప్రమాదవశాత్తు కింద పడిందని ఆమె తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. వర్సిటీ అధికారుల ఒత్తిడితోనే వారు అలా ఫిర్యాదు చేశారనే విమర్శలున్నాయి. మరోవైపు ట్రిపుల్ ఐటీలో వరుస మరణాలతో విద్యార్థులు భయాందోళన చెందుతున్నారు.

### నిర్మల్ ప్రభుత్వాస్పత్రి వద్ద ఉద్రిక్తత

వర్సిటీలో విద్యార్థుల మరణాలను నిరసిస్తూ బీజేపీ జిల్లా అధ్యక్షురాలు రమాదేవి, ఇతర నాయకులు ట్రిపుల్ ఐటీ క్యాంప్‌సను ముట్టడించే ప్రయత్నం చేయగా, పోలీసులు అడ్డుకొని వారిని స్టేషన్‌కు తరలించారు. లిఖిత మృతికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని నిర్మల్ జిల్లా ప్రభుత్వాస్పత్రి ఎదుట బీజేపీ, కాంగ్రెస్ నాయకులు ఆందోళన చేశారు. ఇదే సమయంలో లిఖిత మృతదేహాన్ని చూసేందుకు ఆస్పత్రికి వచ్చిన ట్రిపుల్ ఐటీ వీసీ వెంకట రమణను అడ్డుకున్నారు. దీంతో పోలీసులు వారిని అరెస్టు చేశారు.

## బీఆర్ఎస్‌పై.. బీజేపీ 'ఐ'టీ!

(మొదటి పేజీ తరువాయి)

నేతలను పరిగణనలోకి తీసుకుంటే ఎంపీ ప్రభాకర్ రెడ్డి, మర్రి జనార్ధన్ రెడ్డి.. అవకాశం చిక్కినప్పుడల్లా బీజేపీ నేతలపై విమర్శలకు దిగుతుంటారు. ఇలాంటి వారికి ఎన్నికల ముంగిట చెక్ పెట్టే ఉద్దేశంతోనే బీజేపీ స్థానిక నేతల ఆలోచనకు అనుగుణంగా అధిష్టానం చర్యలకు పూనుకుంటోందనే అభిప్రాయాలు సైతం వ్యక్తమవుతున్నాయి. దీంతో ఇతర నేతలను కూడా అదుపులో పెట్టొచ్చనేది కూడా బీజేపీ ఉద్దేశంగా కనిపిస్తోందనే అభిప్రాయాలు సైతం వినిపిస్తున్నాయి.

### మళ్లీ మొదలైంది.. విమర్శల పర్వం

మరోవైపు గత రెండు రోజులుగా తెలంగాణ రాష్ట్రంలో పరిణామాలను పరిశీలిస్తే.. బీఆర్ఎస్, బీజేపీ నేతల మధ్య మళ్లీ విమర్శల పర్వం మొదలైంది. బీజేపీ అధ్యక్షుడు బండి సంజయ్, బీఆర్ఎస్ ఎమ్మెల్సీ, కేసీఆర్ కుమార్తె కవితల మధ్య ట్వీట్ వార్ జరిగిన సంగతి తెలిసిందే. తాజాగా బుధవారం సిరిసిల్లలో కేటీఆర్ సైతం బీజేపీ పాలనపై విమర్శలు చేశారు. అంతేకాకుండా ద్వితీయ శ్రేణిలో సైతం జిల్లాల్లో పలువురు నాయకుల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. దీంతో.. ఈ రెండు పార్టీల మధ్య మళ్లీ ఏదో అగాథం ఏర్పడిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

### యాక్టివ్ అయిన బండి

మరోవైపు గత కొన్ని రోజులుగా స్తబ్దుగా ఉన్న బీజేపీ రాష్ట్ర పార్టీలో మళ్లీ కదలిక మొదలైందనే వార్తలు వినిపిస్తున్నాయి. ఆ పార్టీ అధ్యక్షుడు బండి సంజయ్.. బుధవారం మాట్లాడుతూ తమతో 25 ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారని చెప్పారు. దీంతో ఇప్పుడు ఆ ఎమ్మెల్యేలు ఎవరనే చర్చ కూడా మొదలైంది. అదే విధంగా ఇతర నేతలు కూడా కొంత యాక్టివ్‌గా కనిపిస్తున్నారు. అయితే.. అమిత్ షా టూర్‌ను, ఖమ్మంలో తలపెట్టిన సభను దృష్టిలో పెట్టుకునే బీజేపీ నేతలు యాక్టివ్ అయినట్లు కనిపిస్తున్నారని.. కానీ ఆ పార్టీలో తెలియని స్తబ్దత ఉందనే మాట వాస్తవమని విశ్లేషకులు అంటున్నారు.

### డైవర్షన్ పాలిటిక్స్‌గా

ఇదిలా ఉండగా.. ఐటీ దాడులను డైవర్షన్ పాలిటిక్స్‌గా మరికొందరు విశ్లేషిస్తున్నారు. 'బీఆర్ఎస్‌తో రహస్య ఒప్పందం ఉందనే అభిప్రాయం పోగొట్టే రీతిలో బీజేపీ వ్యవహరిస్తోంది. కేంద్ర సంస్థల దాడులు జరిగితే కచ్చితంగా బీజేపీనే చేయిందనే అభిప్రాయం ఏర్పడుతుంది. దీని ద్వారా తమ మధ్య ఎలాంటి ఒప్పందాలు లేవని చెప్పే ఉద్దేశంతోనే ఈ దాడులు' అనేది విశ్లేషకుల అభిప్రాయం.

### కాంగ్రెస్ నుంచి దృష్టి మళ్లించడం

బీఆర్ఎస్ నేతలపై ఐటీ దాడుల వెనుక.. ప్రజల దృష్టిని కాంగ్రెస్ నుంచి మళ్లించడమనే ఎజెండా కూడా కనిపిస్తోందనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. ఇటీవల కాలంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పుంజుకుని.. బీజేపీ కొంత వెనుకబడ్డ సంగతి తెలిసిందే. ప్రజల నుంచి కూడా కాంగ్రెస్‌కు కొంత ఆదరణ కనిపిస్తోంది. అంతేకాకుండా ఆ పార్టీ నేతలు నిరంతరం వార్తల్లో వినిపిస్తున్నారు. దీంతో.. తమ పార్టీకి కలుగుతున్న డ్యామేజ్‌ను పూడ్చుకోవడానికి.. ప్రజల దృష్టిని కాంగ్రెస్ నుంచి మళ్లించి బీజేపీపై పడేలా చేయడం కూడా ఉద్దేశంగా వర్ణిస్తున్నారు.

## రెండో రోజూ కొనసాగిన ఐటీ సోదాలు

**ఐటీ శాఖ తీరుపై బీఆర్ఎస్ కార్యకర్తల నిరసన**

దిల్‌సుఖ్‌నగర్/బంజారాహిల్స్, జూన్ 15: నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి నివాసాల్లో రెండో రోజూ ఐటీ సోదాలు కొనసాగాయి. ఆర్‌కేపురం డివిజన్ గ్రీన్‌హిల్స్ కాలనీలో ఉన్న ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి నివాసంతోపాటు జూబ్లీహిల్స్ రోడ్డు నంబర్ 36లోని ఎమ్మెల్యే మర్రి జనార్దన్‌రెడ్డి నివాసాల్లో బుధవారం ఉదయం నుంచి ఐటీ శాఖ సోదాలు చేస్తున్న విషయం తెలిసిందే. ఈ మేరకు మర్రి జనార్దన్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ తమ వ్యాపార సంస్థలపై గతంలో రెండుసార్లు సోదాలు నిర్వహించిన ఐటీ అధికారులు లెక్కలు సరిగ్గా ఉన్నాయని ప్రశంసించి అవార్డులు కూడా అందజేశారని గుర్తు చేశారు. సోదాలు ఎప్పుడు ముగుస్తాయో తెలియదు కానీ అధికారులు అడిగిన అన్నివివరాలు అందజేస్తున్నామని పేర్కొన్నారు. తమ సంస్థ ఉద్యోగులపై అధికారులు దౌర్జన్యం చేసినట్టు తెలిసిందని, ఇది మంచి పద్ధతి కాదని వ్యాఖ్యానించారు. కాగా, ఐటీ శాఖ తీరును నిరసిస్తూ ఎమ్మెల్యేల ఇళ్ల ఎదుట బీఆర్ఎస్ కార్యకర్తలు ఆందోళనకు దిగారు. ఉద్దేశపూర్వకంగానే ఐటీ అధికారులు ఇబ్బందులు పెడుతున్నారని నినాదాలు చేస్తూ ధర్నా చేపట్టారు.



## రైతులు బలహీనులు కాదు.. దేశాన్ని నడుపుతున్న బలమైన శక్తులు

(మొదటి పేజీ తరువాయి)

లభిస్తుంది. సరిపడా సాగునీరు, విద్యుత్ ఇవ్వడమే ప్రభుత్వ లక్ష్యం కావాలన్నారు. మహారాష్ట్ర బడ్జెట్ రూ. 10 లక్షల కోట్లకు చేరాలి. మధ్యప్రదేశ్‌లో కూడా బీఆర్ఎస్ రావాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారని కేసీఆర్ తెలిపారు.

### తెలంగాణలో సాగును పండుగలా మార్చాం..

రెవెన్యూ వ్యవస్థలోని అవినీతిని పారద్రోలాలా.. వద్దా..? అని కేసీఆర్ ప్రశ్నించారు. తెలంగాణలో రెవెన్యూ వ్యవస్థను డిజిటలైజ్ చేసి అవినీతికి అడ్డుకట్ట వేశాం. తెలంగాణలో పండిన పంటంతా ప్రభుత్వమే కొంటోంది. పంట సొమ్ము నేరుగా రైతుల ఖాతాల్లో వేస్తున్నాం. ఉచిత విద్యుత్, ఉచిత నీరుతో తెలంగాణలో సాగును పండుగలా మార్చాం. ఇప్పుడు తెలంగాణ వరి ఉత్పత్తిలో పంజాబ్‌ను దాటేసింది. అంతేకాకుండా రైతుబంధు, రైతుబీమా వంటి పథకాలు అమలు చేసి రైతులకు, వారి కుటుంబాలకు అండగా ఉంటున్నామని కేసీఆర్ వివరించారు.

### మహారాష్ట్ర ఎందుకు సాధించదు..?

తెలంగాణలో ప్రతి ఇంటికీ నల్లా ద్వారా తాగునీరు అందిస్తున్నాం అని కేసీఆర్ తెలిపారు. తాగునీటి కోసం బిందెలు పట్టుకుని తిరిగే పరిస్థితి తెలంగాణలో ఎక్కడా లేదు. తెలంగాణ లాంటి చిన్న రాష్ట్రమే ఇన్ని సాధిస్తే.. మహారాష్ట్ర ఎందుకు సాధించదు..? తెలంగాణలా చేస్తే మహారాష్ట్ర దివాలా తీస్తుందని కొందరు మరాఠా నేతలు అంటున్నారు. తెలంగాణ తరహాలో చేస్తే మరాఠా నేతలు దివాలా తీస్తారు.. ప్రజలు దీపావళి జరుపుకుంటారు. రైతులు తలచుకుంటే ఏదైనా చేయగలరు. ఎలాంటి మార్పునైనా సాధించగలరు అని కేసీఆర్ పేర్కొన్నారు. మహారాష్ట్రలో తెలంగాణ నమూనా పాలన వచ్చే వరకు బీఆర్ఎస్ పోరాడుతుంది. మహారాష్ట్రలో అనేక మంది నేతలు బీఆర్ఎస్ వైపు చూస్తున్నారు. మహారాష్ట్రలో త్వరలోనే పరివర్తన వస్తుంది.. అది దేశమంతా పాకుతుంది. నాగ్‌పూర్‌లో ఆఫీసు ప్రారంభించుకున్నాం. ఔరంగాబాద్, పుణెలోనూ త్వరలో పార్టీ ఆఫీసులను ప్రారంభిస్తాం అని కేసీఆర్ తెలిపారు.




## మేమంతా అసూయపడేలా సిద్దిపేట అభివృద్ధి

**ఇదేంటి బావ అంటే కళ్లుమూసుకుని పోరా అంటడు..**

**దేశానికి తెలంగాణ.. తెలంగాణకు సిద్దిపేట రోల్‌మోడల్**

**హరీశ్ మెజార్టీ 1.5 లక్షలు దాటాలి**

**ఇది సమగ్ర, సమీకృత, సమ్మిళిత, సమతుల్య తెలంగాణ**

**అన్ని జిల్లా కేంద్రాల్లో స్వచ్ఛబడి ఏర్పాటు: ఐటీ మంత్రి కేటీఆర్**

**కేటీఆర్ వల్లే రాష్ట్రంలో ఐటీ, పారిశ్రామిక ప్రగతి: హరీశ్‌రావు**

సిద్దిపేట, జూన్ 15: "మాలాంటి వాళ్లు అసూయపడేలా మంత్రి హరీశ్‌రావు సిద్దిపేటను అభివృద్ధి చేస్తున్నారు. నేను సిరిసిల్ల పోతుంటే సిద్దిపేటకు రాగానే ఏం సంగతి బావ... మళ్లీ ఏదో కొత్తది కడుతున్నావ్ అని అడుగుతాను. అరేయ్ నువ్వు ఏమీ చూడకుండా కళ్లు మూసుకొని పోరా.. అని అంటుంటాడు. అయినా బావ కాబట్టి ఏడిపిస్తుంటా" అని ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ సరదా వ్యాఖ్యలు చేశారు. సిద్దిపేటలో నిర్మించిన ఐటీటవర్, స్లాటర్‌హౌజ్(కబేళశాల)ను మంత్రి హరీశ్‌రావుతో కలిసి కేటీఆర్ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. ప్రతీ నియోజకవర్గం సిద్దిపేటలా మారితే బంగారు తెలంగాణ సాధ్యమవుతుందని పేర్కొన్నారు. దేశానికి తెలంగాణ రోల్‌మోడల్ అయితే తెలంగాణకు సిద్దిపేట దిక్సూచి అని చెప్పారు. సిద్దిపేట అభివృద్ధికి, సిద్దిపేట ప్రజలకు ఎంత చేసినా తక్కువేనని కేటీఆర్ వివరించారు. కేసీఆర్ లేనిదే తెలంగాణ లేదని, సిద్దిపేట లేనిదే కేసీఆర్ లేరని స్పష్టం చేశారు. కేసీఆర్ ఆయువు పట్టే సిద్దిపేట అని, తెలంగాణకు జన్మనిచ్చిందే సిద్దిపేట అని, అందుకే కేసీఆర్‌కు సిద్దిపేటంటే చెప్పలేనంత ప్రేమ అని ఆయన తెలిపారు. కేసీఆర్ సిద్దిపేట ఎమ్మెల్యేగా ఉన్నప్పుడే హరితహారం చేపట్టారని, లోయర్ మానేరు డ్యాం నుంచి మంచినీటి పైపులైన్ వేయించారని గుర్తుచేశారు.


### హరీశ్ మెజార్టీ లక్షా 50 వేలు దాటాలి..

ఎన్నికలు అనగానే సిద్దిపేటలో ఓట్ల మెజార్టీ రికార్డులుంటాయని కేటీఆర్ అన్నారు. పోయిన ఎన్నికల్లో లక్షా 18 వేల మెజార్టీతో రికార్డు సృష్టించారని, ఈసారి లక్షా 50 వేల మెజార్టీ దాటించాలని కోరారు. సిద్దిపేటలో కేసీఆర్ వేసిన అభివృద్ధి పునాదిని హరీశ్‌రావు నాలుగింతలు చేశారని ప్రశంసించారు. తెలంగాణ మోడల్‌గా భావించే సమగ్ర, సమీకృత, సమ్మిళిత, సమతుల్యమైన ప్రగతిని సిద్దిపేటలో సాధించారని కేటీఆర్ పేర్కొన్నారు. సిద్దిపేటలో నిర్వహిస్తున్న స్వచ్ఛబడిని స్ఫూర్తిగా తీసుకుని రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాల్లో ఏర్పాటు చేస్తామని కేటీఆర్ ప్రకటించారు. సిద్దిపేటలో ప్రారంభించిన ఐటీ టవర్‌ను ప్రస్తుతం 1500 మంది సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు పనిచేసేలా నిర్మించామని, పోటీ ఎక్కువగా ఉన్నందున రెట్టింపు చేస్తామని హామీ ఇచ్చారు. టీహబ్‌తోపాటు 'టాస్క్' స్కిల్ సెంటర్‌ను మంజూరు చేస్తున్నట్లు కేటీఆర్ ప్రకటించారు.

### తిట్టిన వాళ్లే శభాష్ అంటున్నారు: హరీశ్

నాడు తెలంగాణ పోరాటాన్ని అవమానించి తిట్టిన వాళ్లే నేడు శభాష్ తెలంగాణ అని పొగుడుతున్నారని మంత్రి హరీశ్‌రావు అన్నారు. ప్రధాని సొంత రాష్ట్రమైన గుజరాత్‌లో పరిశ్రమలు పవర్ హాలీడే ఇస్తుంటే తెలంగాణలో 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తున్నామని చెప్పారు. కేటీఆర్ లాంటి ఐటీ మినిస్టర్‌తమ రాష్ట్రంలోనూ ఉండాలని ఇతర రాష్ట్రాల యువత కోరుకుంటోందని ప్రశంసించారు. దేశవిదేశాల్లో పర్యటించి ఎన్నో అంతర్జాతీయ కంపెనీలను తెలంగాణకు తీసుకువచ్చారని అభినందించారు. మంత్రిగా కేటీఆర్ ఉండడం వల్లే రాష్ట్రంలో ఐటీ, పారిశ్రామిక ప్రగతి సాధ్యమైందని ప్రశంసించారు.

## ముందుకు కదలని నైరుతి రుతుపవనాలు



ఎండలు, వర్షాలు..!!: ఏపీలో రుతుపవనాలు ప్రవేశించాయి. అయినా ఎండలు తగ్గలేదు. శ్రీహరికోట..పుట్టపర్తి వరకు విస్తరించిన నైరుతి రుతుపవనాలు అక్కడ నుంచి ముందుకు కదలటం లేదు. దీంతో ఎండలు..వడగాల్పులతో రాష్ట్రం నిప్పుల కొలిమిలా మారుతోంది. అక్కడక్కడా వర్షాలు కురిసినా రుతుపవనాలు విస్తరించకపోవటంతో వేడి వాతావరణం కొనసాగుతోంది. అరేబియా సముద్రంలో ఉన్న అతి తీవ్ర తుఫాను ఈ రోజు సాయంత్రం తీరం దాటనుంది. తెలంగాణలోనూ భారీ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. తుఫాను బలహీనపడిన తరువాత ఈ నెల 17 తరువాత ఏపీలోని ఇతర ప్రాంతాలకు నైరుతి రుతుపవనాలు ప్రవేశిస్తాయని వాతావరణ శాఖ పేర్కొంది. ఏపీలో ఈ నెల 17 వరకు వడగాల్పులు వీస్తాయని హెచ్చరించింది. బుధవారం రాష్ట్రంలోని 137 మండలాల్లో తీవ్ర వడగాల్పులు..203 మండలాల్లో వడగాల్పులు వీచాయి. పలు ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు 40 నుంచి 45 డిగ్రీల మధ్య నమోదయినట్లు వాతావరణ శాఖ వెల్లడించింది. అనకాపల్లి జిల్లా మాడుగులలో 45.3 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రలు నమోదయ్యాయి.

రాష్ట్రంలో మరో మూడు రోజులు ఎండ తీవ్రతతో కడిన వడగాల్పులు ప్రభావం చూపుతాయని విపత్తులు నిర్వహణ సంస్థ అంచనా వేసింది. అనేక మండలాల్లో 40–45 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతాయని తెలిపింది. ఈ రోజు (గురువారం) 252 మండలాల్లో తీవ్ర వడగాల్పులు..232 మండలాల్లో గాడ్పులు..శుక్రవారం 268 మండలాల్లో తీవ్ర వడగాల్పులు..226 మండలాల్లో వడగాల్పులు వీస్తాయని పేర్కొంది. అటు తెలంగాణలోనూ ఎండల తీవ్రత ఎక్కువగా ఉంది. రాగల మూడు రోజులు ఎండలు కొనసాగుతాయని వాతావరణ శాఖ తెలిపింది. పలు జిల్లాల్లో వడగాల్పులు వీచే అవకాశం ఉందని పేర్కొంటూ ఎల్లో అలెర్ట్‌ను జారీ చేసింది. ఇదే సమయంలో మెరుపులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని అంచనా వేసింది. కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, వరంగల్, హన్మకొండ, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజ్‌గిరి, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్‌కర్నూల్, వనపర్తి, నారాయణపేట, జోగులాంబ గద్వాల జిల్లాల్లో ఉరుములతో కూడిన వర్షాలకు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ వెల్లడించింది. అదే సమయంలో ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, నల్గొండ, సూర్యాపేట, వరంగల్, హన్మకొండ, మెదక్ జిల్లాల్లో అక్కడక్కడ వడగాలు వీస్తాయని పేర్కొంది.

## ప్లాట్ల విక్రయం పేరుతో.. నకిలీ రశీదులతో మోసం

**చెల్లించిన సొమ్ములో 20 శాతం మాత్రమే సంస్థకు ముట్టింది ● సువర్ణభూమి ఎండీతో పాటు ఐదుగురిపై చీటింగ్ కేసు**

'తరాలు మారినా చెరగని చిరునామా' అంటూ రియల్ ఎస్టేట్ రంగంలో సరికొత్త శకానికి నాంది పలికిన ప్రముఖ రియల్ ఎస్టేస్ సంస్థ సువర్ణభూమి సంస్థ ఎండీపై చీటింగ్ కేసు నమోదైంది. కస్టమర్ల నుంచి డబ్బు కట్టించుకొని ఫ్లాట్లు రిజిస్ట్రేషన్ చేయని కారణంగా ఎండీతో పాటు మరో నలుగురిపై కేసులు నమోదయ్యాయి.

ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ అయిన సువర్ణభూమి సంస్థపై హైదరాబాద్ పోలీసులు కేసు నమోదు చేశారు. ఫ్లాట్లు విక్రయిస్తామంటూ పలువురి వద్ద నుంచి పెద్ద మొత్తంలో డబ్బులు తీసుకొని మోసం చేయటంతో బాధితులు పోలీసులను ఆశ్రయించారు. విచారణ చేపట్టిన పోలీసులు.. సువర్ణభూమి డెవలపర్స్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ ఎండీ బొల్లినేని శ్రీధర్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మేకా శ్రీనివాస్, ఉద్యోగులు గంగిరెడ్డి, దస్తగిరితోపాటు మరో వ్యక్తిపై కేసులు నమోదు చేశారు.

వివరాల్లోకి వెళితే.. సువర్ణభూమి సంస్థ 2017లో షాద్ నగర్ సమీపంలో సువర్ణ కుటీర్ పేరుతో వెంచర్ ప్రారంభించారు. ఈ వెంచర్‌లో కృష్ణానగర్‌కు చెందిన కొండల్‌రావు అనే వ్యక్తితో పాటు సినీ పరిశ్రమలో పనిచేసే 21మంది ఫ్లాట్లు కొనుగోలు చేశారు. రూ.6 లక్షల నుంచి రూ.50 లక్షల వరకు నగదు చెల్లించి వెంచర్‌లో ఫ్లాట్లను కొనుగోలు చేశారు. వీరిని సంస్థ ఉద్యోగి దస్తగిరి షాద్‌నగర్ తీసుకువెళ్లి ఫ్లాట్లను చూపించి వారితో డబ్బులు కట్టించాడు.

ఆ తర్వాత సంస్థ ఎండీ బొల్లినేని శ్రీధర్ తదితరులతో పలుమార్లు మాట్లాడి వాయిదాల్లో పూర్తి డబ్బులు చెల్లించారు. ఫ్లాట్లు కొనుగోలు చేసిన వారికి రిజిస్ట్రేషన్ చేసి ఇస్తామని చెప్పి గత కొంత కాలంగా తప్పించుకు తిరుగుతున్నారు. బాధితులు ఎప్పుడు అడిగినా.. రేపుమాపు అంటూ కాలయాపన చేయసాగారు. దీంతో బాధితులు జూబ్లీహిల్స్‌లోని సంస్థ కార్యాలయానికి వెళ్లి యాజమాన్యాన్ని నిలదీశారు

అయితే.. బాధితులు చెల్లించిన సొమ్ములో 20 శాతం మాత్రమే సంస్థకు ముట్టిందని.. మిగిలిన డబ్బు తమకు అందలేనది సంస్థ యాజమాన్యం చెప్పింది. పూర్తి డబ్బు చెల్లించకుండా ఫ్లాట్లు రిజిస్ట్రేషన్ చేయలేమని అన్నారు. వారి మాటలు విని ఆందోళనకు గురైన బాధితులు.. తాము పూర్తిగా నగదు చెల్లించామని రశీదులను చూపించారు. వాటిని చూసిన యాజమాన్యం.. అందులో కొన్ని



మాత్రమే అసలైనవని, మిగిలినవి ఫేక్ రశీదులని చెప్పారు. వాటితో తమ సంస్థకు సంబంధం లేదని చెప్పారు. దీంతో తాము మోసపోయామని గ్రహించిన బాధితులు.. సువర్ణభూమి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలంటూ పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు సంస్థ ఎండీతో పాటు పలువురిపై కేసులు నమోదు చేశారు.

# పల్లెల రూపురేఖలు మార్చిన ఘనత సీఎం కేసీఆర్ దే

**ప్రతి గ్రామం ఆదర్శనీయం**

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి.**

**రుద్రారం గ్రామంలో ఘనంగా పల్లె ప్రగతి దినోత్సవం**

**సిద్ది గణపతి దేవాలయం ఆవరణలో హరిత హారం**

**సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం**

**గ్రామపంచాయతీ పారిశుద్ధ్య సిబ్బందికి సన్మానం**



పటాన్ చెరు: పల్లెలే దేశానికి పట్టుకొమ్మలు అన్న మహాత్మా గాంధీ మాటలను నిజం చేస్తూ సీఎం కేసీఆర్ నాయకత్వంలో ప్రతి పల్లె ప్రగతిలో ఆదర్శంగా నిలుస్తోందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.

తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా 14వ రోజు పటాన్ చెరు మండలం రుద్రారం గ్రామ సర్పంచ్ సుధీర్ రెడ్డి ఏర్పాటు చేసిన పల్లె ప్రగతి కార్యక్రమాల్లో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిద్ది గణపతి దేవాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన హరితహారం లో పాల్గొని మొక్కలు నాటారు. దేవాలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజ కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వాల హయాంలో ప్రతి గ్రామం సమస్యలకు నిలయంగా ఉండేదని అన్నారు. చిత్తడి రోడ్లు, పొంగిన మురికి కాలువలు, కూలిన ఇల్లు, చెప్తా చెదారంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనే వారిని తెలిపారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో గ్రామాల పురోభివృద్ధికి ప్రవేశపెట్టిన పల్లె ప్రగతి కీలక మార్పులకు శ్రీకారం చుట్టిందని తెలిపారు. ప్రధానంగా ప్రతి రోజు గ్రామంలో చెత్త సేకరించడం, అంతర్గత మురుగునీటి కాలువల నిర్మాణం, సిసి రోడ్లు, వైకుంఠధామాలు, నర్సరీలు, పల్లె ప్రకృతి వనాలు, క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన పరిపాలన అందిస్తున్నామని తెలిపారు. జనాభాకు అనుగుణంగా ప్రతి నెల గ్రామ పంచాయతీలకు నిధులు అందించడంతోపాటు పంచాయతీల ఆర్థిక బలోపేతానికి ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందిస్తుందని తెలిపారు.

గ్రామాల్లో పచ్చదనం, పరిశుభ్రత పెంపొందించడం మూలంగా ప్రజలకు ఆహ్లాదకరమైన వాతావరణం లభించడంతోపాటు అంటువ్యాధులను పూర్తిస్థాయిలో తగ్గించడం జరిగిందని తెలిపారు. పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని 40 గ్రామ పంచాయతీలకు జివిఆర్ ఎంటర్ప్రైజెస్ సౌజన్యంతో ట్రాక్టర్లు అందించడం జరిగిందని గుర్తు చేశారు. పటాన్చెరు నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామపంచాయతీలు జాతీయస్థాయిలో తమ పంచాయతీ అవార్డులు అందుకోవడం సంతోషకరమైన విషయం అన్నారు. గ్రామాల అభివృద్ధికి విశేష కృషి చేస్తున్న ప్రతి ఒక్కరికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం గ్రామపంచాయతీ పారిశుధ్య కార్మికులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుష్మా శ్రీ వేణుగోపాల్ రెడ్డి, జెడ్పిటిసి సుప్రజా వెంకట్ రెడ్డి, డి ఆర్ డి ఏ పి డి శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ సుధీర్ రెడ్డి, ఉప సర్పంచ్ యాదయ్య, వార్డు సభ్యులు, ఎంపీటీసీలు రాజు, హరిప్రసాద్ రెడ్డి, ఎంపీడీవో బన్సీలాల్, సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి,మహిళలు వివిధ సంఘాల యువకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## కార్దనూరు సర్పంచ్ భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో ఘనంగా పల్లె ప్రగతి

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు: పటాన్ చేరు నియోజకవర్గ పరిధిలోని కార్దనూరు గ్రామంలో సర్పంచ్ ఎర్ర భాగ్యలక్ష్మి సత్యనారాయణ, ఉప సర్పంచ్ కుమార్ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశావత ఉత్సవాలు భాగంగా గ్రామ ప్రజల సమక్షంలో కార్యక్రమానికి ఘనంగా నిర్వహించారు, అనంతరం సర్పంచ్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలు భాగంలో 14వ రోజు కార్యక్రమంలో తెలంగాణలో ఉన్న ప్రతి గ్రామంలో మరియు కార్దనూరు గ్రామంలో ప్రజల సమక్షంలో వార్డు సభ్యులుతో గ్రామం తిరుగుతూ గ్రామ పంచాయతీ ఆవరణలో తెలంగాణ తల్లి చిత్రపటానికి పూలమాలవేసి పల్లె ప్రగతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాము, తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక బంగారు తెలంగాణ భాగంలో సఫాయి అన్నా నీకు నీకు సలాం అన్న... సఫాయి అమ్మ నీకు సలాం అమ్మ అని నినాదంతో గ్రామపంచాయతీ సిబ్బందికి సర్పంచ్,ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, ఈవో శాలువాలతో సన్మానం చేసి సిబ్బంది దుస్తులు మరియు షూలు పంపిణీ చేశారు అనంతరం పల్లె ప్రగతి వనంలో మొక్కలు నాటడం గ్రామపంచాయతీ భవనం అభివృద్ధి చేస్తూ, గ్రామపంచాయతీ హరితహారం నర్సరీ,గ్రామానికి మంచినీటి సరఫరా, తెలంగాణ క్రీడ ప్రాంగణం, రోడ్లకు ఇరువైపుల మొక్కల సంరక్షణ, పల్లె ప్రకృతి వనం,వైకుంఠధామం,డంపింగ్ యార్డ్,కంపోస్ట్ తయారీ ఇలా అనేక అభివృద్ధి కార్యక్రమంలో ముందుకు సాగుతూ భారతదేశంలోనే నెంబర్ వన్ గా తెలంగాణ రాష్ట్రానికి తీర్చిదిద్దుతున్న ముఖ్యమంత్రి కెసిఆర్ కు మాకు వెన్నంటే ఉండి ధైర్యాన్ని ఇస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కి మా గ్రామ పంచాయతీ తరఫున మా గ్రామ ప్రజల తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు అన్నారు. ఈ కార్యక్రమంలో. కార్దనూరు గ్రామ సర్పంచ్ ఎర్ర భాగ్యలక్ష్మి సత్యనారాయణ, ఉపసర్పంచ్ వడ్డే కుమార్, వార్డు సభ్యులు, ఈవో నీలిమ, గ్రామ పంచాయతీ సిబ్బంది, ప్రజలు, మహిళలు, పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మహిళలు చైతన్యం కావాలి

**పీసీసీ సభ్యులు డా. సత్యం శ్రీరంగం**



కూకట్‌పల్లి: కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని కేపిహెచ్ బి (114) డివిజన్ మహిళా అధ్యక్షురాలుగా పొన్నం రజిత, మూసా పేట (117) డివిజన్ మహిళా అధ్యక్షురాలు మాయకుంట్ల జోజోమ్మ లు నియమితులయ్యారు. నియామక పత్రాలు అందుకున్న కమిటీ సభ్యులు పీసీసీ సభ్యులు డా. సత్యం శ్రీరంగంను వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టడంలో మహిళలు ముందుండాలని అన్నారు. రాబోవు ఎన్నికల్లో రాష్టంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి మహిళా కార్యకర్తలు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బి బ్లాక్ ప్రెసిడెంట్ శోభ, లక్ష్మి అరవింద, కమల, విజయ, విజయ కుమారి, లత, నిర్మల, ఉదయ్ రాజు, అప్పారావు, రంగ స్వామి, సాయి తేజ తదితరులు పాల్గొన్నారు.

## పురాతన ఆలయానికి స్వాగత ద్వారం ఏర్పాటుకు చర్యలు




కూకట్ పల్లి: కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని మూసాపేటలో అతి పురాతనమైన దేవాలయం శ్రీలక్ష్మీనరసింహ స్వామి దేవాలయం అతి పురాతనమైనది. అటువంటి పురాతన దేవాలయానికి స్వాగత తోరణం ఉంటే బాగుంటుందని చాలామంది గ్రామ పెద్దల ఆకాంక్షించారు. ఈమేరకు గురువారం మూసాపేట్ మెయిన్ రోడ్డు వద్ద ఒక భవ్యమైన స్వాగత ద్వారం కోసం పూజ గ్రామ పెద్దలు చేశారు. రాబోయే రోజుల్లో సమావేశాన్ని ఏర్పాటు చేసి అందరి సలహాలు సూచనలు పరిగణలోకి తీసుకుని అందరికీ సమ్మతమయ్యే మూసాపేట్ స్వాగత తోరణాన్ని త్వరలో నిర్మించుకుందామని గ్రామ పెద్దలు నిర్ణయం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తూము శ్రీనివాస్ రావు, మాజీ కౌన్సిలర్ లక్ష్మీనారాయణ, కార్పొరేటర్ మహేందర్, మాజీ కార్పొరేటర్ శ్రావణ్ కుమార్, సీనియర్ నాయకుడు కర్కపెంటయ్య, అశోక్ చారి, జిల్లా ప్రభాకర్, తూము శైలేష్, ప్రశాంత్ రెడ్డి, ఉప్పు వేణు,రవి గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## వీడీసీసీ రోడ్ల నిర్మాణ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

బాలానగర్: కూకట్ పల్లి నియోజకవర్గం బాలానగర్ డివిజన్ పరిధిలోని దిల్ కుష్ నగర్, జేపీఆర్ కాలనీలలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి తో కలిసి రూ.1 కోటి 24 లక్షల వ్యయంతో పలు వీడీసీసీ రోడ్ల నిర్మాణం కొరకు గురువారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ ప్రతిరోజు నియోజకవర్గంలో ఎక్కడో ఒకచోట అభివృద్ధి కార్యక్రమం జరుగుతూనే ఉందని, అంతేకాకుండా ప్రజలు ఫలానా ప్రాంతంలో సమస్య ఉందని చెప్పగానే సంబంధించిన అధికారులతో పర్యవేక్షించి వెంటనే నిధులు మంజూరు చేస్తున్నామని తెలిపారు. ఎక్కడైనా ప్రజలకు సంబంధించిన మౌలిక సదుపాయాలకు ఇబ్బందులు ఉన్న ఎడల తన దృష్టికి తీసుకురావాలని ప్రజలకు సూచించారు. అలాగే నియోజకవర్గంలో మంచినీటి సమస్య రాకుండా ఎక్కడికక్కడ అతిపెద్ద నీటి ట్యాంకులు నిర్మించా మన్నారు. ప్రతి ఒక్కరూ జరుగుతున్న అభివృద్ధిని గమనించాలని, ఒకప్పుడు రోడ్లు వేయాలంటే నిధులు మంజూరుకు రోజులు తరబడి వేచి ఉండాల్సి వచ్చే దని, కానీ నేడు ఆ పరిస్థితి లేదని ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ నాయకత్వంలో అడిగిన వెంటనే నిధులు మంజూరు చేసి చక చకా పనులు జరుగుతున్నాయన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ మంత్రి కేటీఆర్ ఆధ్వర్యంలో ప్రజలకు కావలసిన రోడ్లు, డ్రైనేజీ, తాగునీరు, 24 గంటలు విద్యుత్ సదుపా యాలతో సహా సంక్షేమ పథకాలతో తెలంగాణ రాష్ట్రం ముందుకు వెళుతుందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. ఈ సందర్భంగా దిల్కుష్ నగర్ లో విద్యుత్ సమస్య ఉందని ప్రజల విజ్ఞప్తి మేరకు తగిన చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే సమస్య పరిష్కరించాలని ఎమ్మెల్యే కృష్ణారావు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## సర్వదేవత దర్శనం.. ప్రతి కార్యక్రమంలో విజయం

**టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు తోటకూర వజ్రెష్ యాదవ్**

మేడిపల్లి జూన్ 15 (వాయిస్ టుడే ప్రతినిధి):- సర్వదేవత దర్శనంతో మనలోని దుర్గుణాలను పోగొట్టుకుంటూ చేపట్టబోయే ప్రతి కార్యక్రమంలో విజయం ఛేజిక్కించుకోవచ్చని టీపీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు తోటకూర వజ్రెష్ యాదవ్ అన్నారు. ఘట్కేసర్ మండల్ చౌదరిగుడా మక్త గ్రామ పెద్దల ఆహ్వానం మేరకు గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీశ్రీశ్రీ మహంకాళి, మహంకాళేశ్వర, గణపతి, సుబ్రహ్మణ్య, ఆంజనేయ స్వామి దేవస్థాన ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా టీడీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ గ్రామంలోని పిల్లలు, పెద్దలు ఐకమత్యంతో ఉన్నప్పుడే గ్రామాభివృద్ధి జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో చౌదరిగూడ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కట్ట ఆంజనేయులు గౌడ్,బండ్లగూడ అనిల్ గౌడ్ కట్ట ఆంజనేయులు గౌడ్,భైరు పాండు, పశులాద్రి నర్సింగ్ రావు,బండ్లగూడ నాగేష్ గౌడ్,ఘట్కేసర్ మండల్ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వినోద్,బండ్లగూడ క్రాంతి గౌడ్, భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.



## బస్తి సమస్యల పై ప్రభుత్వం స్పందించాలి

**విస్తృతంగా పర్యటించిన ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి**

ఉప్పల్,జూన్ 15 (వాయిస్ టుడే ప్రతినిధి):- ఉప్పల్ నియోజకవర్గం నాచారం డివిజన్లో బస్తి సమస్యలపై ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి రాగిడి లక్ష్మారెడ్డి గడపగడపకి పాదయాత్ర చేశారు. ఇందులో భాగంగా రాఘవేంద్ర నగర్, అన్నపూర్ణ కాలనీ లో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మైనారిటీస్ చైర్మన్ అబ్దుల్ రషీద్ ఆశు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పాదయాత్రకి ముఖ్య అతిథిగా ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి, నాచారం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మేడల మల్లికార్జున్ గౌడ్ హాజరయ్యారు.

నాచారం డివిజన్లోని రాఘవేంద్ర నగర్, అన్నపూర్ణ కాలనీలలో గడపగడపకి తిరుగుతూ ప్రజల స్థానిక సమస్యలను ఆయన అడిగి తెలుసుకున్నారు.గత 8 నెలలుగా కాలనీలలో రోడ్ల నిర్మాణం మరియు డ్రైనేజీ పైప్ లైన్ల మరమ్మత్తుల కొరకు పనులు చేపట్టి మధ్యలో వదిలేసిన కాంట్రాక్టర్ అని దీనివలన గత ఎనిమిది నెలలుగా కాలనీవాసులు ఎంతో ఇబ్బందులు ఎదుర్కొంటూ ప్రమాదాలకు గురి అవుతున్నారని వారు తమ సమస్యను తమ గోడును రాగిడి లక్ష్మారెడ్డి గారి దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే స్పందించిన రాగిడి లక్ష్మారెడ్డి వారి సమస్యలను కాప్రా మున్సిపల్ అధికారి డి సీకి ఫోన్ చేసి ఇట్టి సమస్యలను వెంటనే పరిష్కరించాలని అలాగే ఎవరైతే కాంట్రాక్టర్ ఈ పనులను మధ్యలో వదిలేశారు వారి కాంట్రాక్టు లైసెన్సు రద్దుచేసి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామ్ రెడ్డి, భద్రయ్య, టిపిసిసి మైనార్టీస్ జనరల్ సెక్రెటరీ సంజయ్ జైన్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వంజరి సంతోష్, ఉప్పల్ ఎస్సీ సెల్ చైర్మన్ హెచ్ఆర్ మోహన్, గజ్జల నవీన్ రెడ్డి, కృష్ణ యాదవ్, అలీం, ఎజాస్, సాజిద్ ఖాన్, గొల్లూరి ప్రభాకర్, సాయి సాదినేని, పుల్ల ప్రశాంత్, యూసుఫ్, ఎండి రిజ్వాన్, రాకేష్, చందు యాదవ్, మల్లేష్ యాదవ్, ఉప్పల్ బి బ్లాక్ మైనారిటీస్ వైస్ చైర్మన్ జహీరుద్దీన్, ఉప్పల్ డివిజన్ మైనారిటీస్ చైర్మన్ గజ్జల రాజు, శ్రీనివాస్ రెడ్డి,మహిళా నాయకురాలు మున్నిబేగం, లీలావతి, సుజాత నాయక్,శివలక్ష్మి, రజిని, ఖయ్యూం, బొంగమ్ నాగరాజ్, ఆమీర్, మస్తాన్, ముస్తఫా, ఫైజ్, అస్లం, అయుబ్, సాజిద్,శ్రావణ్, పవన్ విన్ను, సన్నీ గౌడ్, అరవింద్, మదన్, తదితరులు పాల్గొన్నారు.



## అనారోగ్యంతో ఉన్న యువకుడికి ఎల్ఓసీతో చేయూత

కూకట్ పల్లి: కూకట్పల్లి నియోజకవర్గం బోరబండ రాధాకృష్ణ నగర్ కు చెందిన నల్లాల నరేందర్ (18) కొంత కాలంగా కీళ్ళవాతంతో బాధపడుతూ నిమ్స్ ఆసుపత్రి లో చేరాడు. అతని చికిత్సకు సహాయం కోసం అతని తల్లి జ్యోతి కూకట్ పల్లి లోని బీఆర్ఎస్ కార్యాలయనికి వచ్చి గొట్టుముక్కల వెంకటేశ్వర రావును కలిసి సహాయం చేయాల్సిందిగా కోరారు. వెంటనే స్పందించిన బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు గొట్టిముక్కల వెంకటేశ్వరరావు ప్రభుత్వ పెద్దల సహకారంతో వారికి గురువారం లెటర్ ఆఫ్ క్రెడిట్ (ఎల్ఓసీ) ద్వారా రూ.100000లు మంజూరు చేయించి నరేందర్ జ్యోతి లకు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా జ్యోతి ముఖ్యమంత్రి కేసీఆర్ కు, జీవీఆర్ కు కృతజ్ఞతలు తెలిపారు.

వాయిస్ టుడే
హైదరాబాద్
శుక్రవారం 16 జూన్ 2023



## సింగరేణి కమ్యూనిటీ హాల్ భూమి పూజ..!

పెద్దపెల్లి జిల్లా: (వాయిస్ టుడే న్యూస్) రామగుండం కార్పొరేషన్ పరిధిలోని 19వ డివిజన్ పోతన కాలనీలో ఏర్పాటు చేసిన ఆర్జీ–2 సింగరేణి కమ్యూనిటీ హాల్ భూమి పూజ కార్యక్రమానికి ఎమ్మెల్యే చందర్ ముఖ్య అతిథిగా హాజరై, శిలా ఫలకాన్ని ఆవిష్కరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ప్రజలందరూ సంక్షేమ పథకాలతో అభివృద్ధి చెందుతున్నారని అన్నారు. అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలులో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అగ్రగామిగా నిలిచిందన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ నేతత్వంలో..తెలంగాణ ఆర్థిక అస్తిత్వానికి ఆయువు పట్టయిన సింగరేణి సైతం కార్మిక సంక్షేమానికి కోట్లాది రూపాయలను ఖర్చు పెడుతోందని అన్నారు. సుమారుగా రూ.2.50 కోట్లతో కమ్యూనిటీ హాల్ నిర్మాణం జరుగుతుందని అన్నారు. కార్యక్రమంలో నగర మేయర్ బంగి అనిల్ కుమార్, ఆర్జీ–2 జీఎం మనోహర్, కార్పొరేటర్లు తాళ్ల అమృతమ్మ–రాజయ్య, సాగంటి శంకర్, శంకర్ నాయక్, నాయకులు మేడి సదానందం, అయిలి శ్రీనివాస్, ధరణి జలపతి, జనగామ నర్సయ్య, ప్రభాకర్ రెడ్డి, ముద్దసాని సంధ్యారెడ్డి, ఐ.సత్యనారాయణ, కుమార్ నాయక్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.



## హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జిల్లా ఉపాధ్యక్షులుగా దేశబోయిన శ్రీనివాస్!

గోదావరిఖని (వాయిస్ టుడే న్యూస్) తెలంగాణ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ పెద్దపెల్లి జిల్లా ఉపాధ్యక్షులుగా గోదావరిఖనికి చెందిన దేశ బోయిన శ్రీనివాస్ నియమించడం జరిగింది ఈరోజు నియామక పత్రం తెలంగాణ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు ఈదునూరి శంకర్ గోదావరిఖనిలో అందజేసినారు మానవ హక్కుల పై పోస్ట్ గ్రాడ్యుయేట్ డిప్లమా చేసినా దేశ బోయిన శ్రీనివాస్ నియామకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో నాయకులు పంచనేని రవీంద రావు , ఉట్ల సురేష్ పాల్గొన్నారు.



## ఉచిత కుట్టు మిషన్ శిక్షణ కేంద్రం !

గోదావరిఖని.(వాయిస్ టుడే న్యూస్) : విజయమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మూడవ డివిజన్ న్యూ పోరటపల్లి కమ్యూనిటీ హాలో కార్పొరేటర్ కుమ్మరి శ్రీనివాస్ చేతుల మీదుగా కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభం చేయడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ మహిళలకు ఉపాధి కల్పనే లక్ష్యంగా విజయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్ కేంద్రాల ద్వారా ఉచితంగా కుట్టు మిషన్ శిక్షణ నేర్పిస్తున్న రామగుండం ఎమ్మెల్యే కోరు కంటి చందర్ కు కృతజ్ఞతలు తెలియజేస్తూ, మూడవ డివిజన్ లొ ఇప్పటివరకు మేడిపల్లి జంగాలపల్లి అన్నపూర్ణ కాలనీలో కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాలలో 100 మందికి పైగా మహిళలకు కుట్టు మిషన్ శిక్షణ ఇవ్వడం జరిగిందని, నేర్చుకున్న కొందరి మహిళలకు ఉచితంగా కుట్టు మిషన్ల పంపిణీ చేయడం జరిగిందని, కుట్టు మిషన్ నేర్చుకున్న ప్రతి ఒక్క మహిళలకు ఎమ్మెల్యే కోరుకంటి చందర్ గారు ఉచితంగా కుట్టుమిషన్ పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు బుర్ర శంకర్ గౌడ్ కుమ్మరి శారద విజయమ్మ ఫౌండేషన్ కోఆర్డినేటర్ శ్యామ్ ఆర్పి పర్జన మహిళలు పాల్గొన్నారు.



## పేదింటి కుటుంబానికి అండగా సోలుపేట సుజాత

దుబ్బాక( వాయిస్ టుడే) :జూన్ 15, సిద్దిపేట జిల్లా దుబ్బాక నియోజకవర్గం అక్బర్ పేట భూంపల్లి మండల చిట్టాపూర్ గ్రామంలో అవుసుల రాములు చారి చనిపోయిన విషయం తెలుసుకొని వారి కుటుంబానికి గౌరవ బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకురాలు సోలిపేట సుజాత రామలింగారెడ్డి గారు మరియు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సోలిపేట సతీష్ రెడ్డి గారు పంపించిన 5 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని చిట్టాపూర్ గ్రామ శాఖ ఈరోజు వారి కుటుంబానికి అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉమ్మడి మెదక్ జిల్లా బిఆర్ఎస్ కార్యదర్శి ర్యకం శ్రీరాములు, మాజీ బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు పెంటి కిషన్, బిఆర్ఎస్ నాయకులు మంతూరి శ్రీనివాస్, జంగి సత్యనారాయణ, కమటం రవి, సిద్ధిని యాదయ్య, పంపడగా నరసింహ చారి, సిద్ధిని రాజమల్లు, జంగి కిషోర్, జంగి సతీష్, కమటం రాజు, తదితరులు పాల్గొన్నారు.

# కేటీఆర్‌కి ఘనంగా స్వాగతం పలుకుదాం..

**–గొప్పగా అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన,ప్రారంభోత్సవం... ఓరుగల్లు దద్దరిల్లేలా సభ నిర్వహణ...**

**–కార్పొరేటర్లు,ఇంచార్జ్ బాద్యులు,డివిజన్ అధ్యక్షులకు దిశానిర్దేశం**

**–ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్**

వరంగల్ (వాయిస్ టుడే): వరంగల్ తూర్పు నియోజకవరగంలో 420 కోట్ల రూపాయల అభివృద్ధి పనుల శంకుస్థాపనకు ఈ నెల 17వ తేదీన విచ్చేయనున్న మంత్రి కేటీఆర్ కి ఘనంగా స్వాగతం పలికి,గొప్పగా అభివృద్ధి పనులను ప్రారంభించుకొని,పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసుకొని అదే రోజు సాయంత్రం 6:30 భారీ



బహిరంగసభ విజవంతానికి కృషి చేయాలని 33వ డివిజన్ రాజశ్రీ గార్డెన్స్ లో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

కార్పొరేటర్లకు,ఇంచార్జి బాద్యులు,డివిజన్ అధ్యక్షులు,ముఖ్య నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి దిశానిర్దేశం చేశారు

భారీ బహిరంగ సభకు పెద్ద ఎత్తున కార్యకర్తలను,ప్రజలను తరలించాలని ఎమ్మెల్యే సూచించారు.

గతపాలకులు ఈ నియోజకవర్గాన్ని అధోగతి పాలు చేసి ఆగం చేశారని మనం ఒక్కో అడుగు ముందుకు వేస్తూ కేసీఆర్,కేటీఆర్ నాయకత్వనా 3800కోట్లతో గొప్పగా అభివృద్ధి చేసుకుంటున్నామని 420కోట్ల అభివృద్ధి పనులను కేటీఆర్ చేతుల మీదుగా శంకుస్థాపన ప్రారంభోత్సవం చేసుకుంటామని, తదనంతరం నిర్వహించే సభ విజయవంతానికి అందరు సంసిద్ధులుగా ఉండి విజయవంతానికి కృషి చేయాలని ఎమ్మెల్యే అన్నారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రిజ్వానా షమిమ్ మసూద్, నియోజకవర్గ అన్ని డివిజన్ల కార్పొరేటర్లు, డివిజన్ల ఇంచార్జ్ బాద్యులు, డివిజన్ల అధ్యక్షులు,ముఖ్య నాయకులు, మహిళా నాయకురాలులు హాజరయ్యారు

# ఎన్నికల్లో లబ్ధి కోసమే లక్ష

గోదావరిఖని (వాయిస్ టుడే న్యూస్) : లక్ష రూపాయల సాయానికి సవా లక్ష అంక్షలా అన్ని కుల వృత్తుల వారికి ఎలాంటి షరతులు లేకుండా లక్ష సాయం అందించాలి. తహసీల్దార్ కార్యాలయలలో ధృవీకరణ పత్రాలు జారి చేయడంలో లబ్ధిదారులను ఇబ్బంది పెడుతున్న అధికార్లు ఎన్నికల్లో లబ్ధి కోసమే ఈ పథకాన్ని ప్రవేశపెట్టిన బి.ఆర్.ఎస్.ప్రభుత్వం, సిపిఐ నగర సహాయ కార్యదర్శి మద్దెల దినెష్ మాట్లాడుతూ బి.సి.లో ఉన్న కొన్ని కులాల వారికి ఈ పథకాన్ని వర్తింప చేయడం వల్ల మిగతా కుల వృత్తులు చేసుకునే వారికి నష్టం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కేవలం బి.సి వారికి ప్రకటించి మిగతా కుల వృత్తులు చేసుకునే వారికి అవకాశం కల్పించక పోవడం వల్ల ఇది కేవలం ఇంకా కొన్ని నెలల్లో వచ్చే ఎన్నికల్లో లబ్ధి కోసమే బి.ఆర్.ఎస్ ప్రభుత్వం ప్రకటించిందని ఆయన విమర్శించారు. బి.సి. వారికి లక్ష సాయం ప్రభుత్వం ప్రకటించడం వల్ల మిగతా కుల వృత్తులు చేసుకునే వారికి ఇట్టి సాయం అందదు కనుక వారు తీవ్ర ఆందోళన చెందుతున్నారని ఆయన అన్నారు. దళిత బంధు పథకం కు లేని ఆంక్షలు లక్ష సాయం పథకం కు ఎందుకని ఆయన ప్రశ్నించారు. వివిధ ఆంక్షల వల్ల లబ్ది దారులు మీ సేవ కేంద్రాల చుట్టూ, రెవేన్యూ ఆఫీసు ల చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ దృవీకరణ పత్రాలు తెచ్చుకోవడం లో అనేక అవస్తలు



పడుతున్నారని ఆయన అన్నారు. నిరుపేదలు తహాసిల్దార్ కార్యాలయాల చుట్టూ తిరుగుతూ చెప్పులు అరిగేలా తిరిగిన కొంత మంది అధికారులు నిర్లక్ష్య దోరణి వహిస్తూ ధృవీకరణ పత్రాలు ఇవ్వడంలో జాప్యం చేస్తున్నారని అగ్రహంవ్యక్తం చేశారు. బి.సి కి చెందిన వారికే కాకుండా అన్ని కులాల వృత్తుల వారికి ఈ పథకాన్ని వర్తింప చేసేవిధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, డిమాండ్ చేశారు ఆంక్షలు లేకుండా, దృవీకరణ పత్రాల తో సంబంధం లేకుండా లక్ష సాయం లబ్ది దారులకు అందించాలని ఆయన డిమాండ్ చేశారు.

# గ్రామపంచాయతీ భవనాలకు భూమి పూజ

కరీంనగర్, జూన్ 15 (వాయిస్ టుడే): దశాబ్ది ఉత్సవాలలో భాగంగా పల్లె ప్రగతి కార్యక్రమాలకు కొత్తపల్లి మండలంలోని ఖాజీపూర్ మరియు చింతకుంట గ్రామాలలో కొత్తపల్లి ఎంపీపీ పిల్లి శ్రీలత మహేష్ ముఖ్య అతిథిగా హాజరై మహిళలతో ర్యాలీ తీసి జెండా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం గ్రామపంచాయతీ భవనాలకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ పిల్లి శ్రీలత మహేష్ మాట్లాడుతూ సీఎం కేసిఆర్ అన్ని గ్రామాలకు మౌలిక వసతులు కల్పించి పల్లె ప్రగతి కార్యక్రమం ద్వారా గ్రామాల రూపురేఖలను మార్చారని అన్నారు. అన్ని



గ్రామాలకు ట్రాక్టర్ వసతిని కల్పించి చెత్తను డంపింగ్ యార్డ్ కు తరలించి గ్రామాలను పరిశుభ్రంగా ఉంచారని అన్నారు. అదేవిధంగా మంత్రి గంగుల కమలాకర్ శిధిలావస్థలో ఉన్న గ్రామ పంచాయతీ భవనాలకు వాటి స్థానంలో కొత్త గ్రామపంచాయతీ భవనాలు మంజూరు ఇప్పించారని అందుకు ఆయా గ్రామాల ప్రజల తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నానని ఎంపీపీ శ్రీలత మహేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి పిట్టల కరుణా రవీందర్, జడ్పీ కో ఆప్షన్ సాబీర్, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, పిఆర్ డిఈ నవీన్ కుమార్, సర్పంచులు ఇల్లందుల రాజమ్మ, మొగిలి మంజుల సమ్మయ్య, ఎంపిటిసి పట్టేం శారద లక్ష్మీనారాయణ, ఎంపీ ఓ.శ్రీనివాస్, కార్యదర్శులు శ్రావణ్, లక్ష్మయ్య మరియు శేఖర్, తిరుపతి, శ్రీనివాస్, సతీష్, మహిళా సంఘం సభ్యులు పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.



## పల్లెల అభివృద్ధికి ప్రభుత్వ కృషి

**మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్**

మక్తల్ జూన్ 15 (వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మక్తల్ మండలంలోని భగవాన్ పల్లిలో గురువారం నిర్వహించిన పల్లె ప్రగతి కార్యక్రమంలో పాల్గొన్న మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి, నారాయణపేట జిల్లా పరిషత్ చైర్మన్ చైర్పర్సన్ కే వనజ ఆంజనేయులు గౌడ్. ఈ సందర్భంగా రూ. 20 లక్షల వ్యయంతో నిర్మించనున్న నూతన గ్రామపంచాయతీ భవనం, రూ. 16 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్డు పనులకు వారు భూమి పూజ ను చేసి పనులను ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ భగవాన్ పల్లి ని నూతన గ్రామ పంచాయతీగా ఏర్పాటు చేసి నాలుగేళ్లు గడిచిందని, ఈ నాలుగేళ్లలో దాదాపు రెండు కోట్ల 23 లక్షలతో గ్రామంలో పలు అభివృద్ధి పనులను చేపట్టామన్నారు. వైకుంఠ ధామం, సి సి రోడ్లు, డంపింగ్ యార్డ్ ఏర్పాటుతోపాటు రూ.16 లక్షలతో పాఠశాల రెండు గదులను మరమ్మత్తు మరమ్మతు చేయడం జరిగిందన్నారు. అలాగే గ్రామానికి తాగు, సాగు నీటిని అందించామన్నారు. రైతుబంధు, రైతు బీమా, కల్యాణ లక్ష్మి, ఆసరా పింఛన్లతో ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం పాటుపడుతున్నది అన్నారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి జాన్ సుధాకర్, ఎంపీడీవో శ్రీధర్, ఎంపీపీ వనజమ్మ, ఎంపీఓ పావని, పి ఆర్ ఏ ఈ లక్ష్మీనారాయణ, ఎంపీటీసీ అశి రెడ్డి, సర్పంచ్ వెంకట్ రాములు, పంచాయతీ కార్యదర్శి జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## దిలావర్పూర్ మండల బీసీ మోర్చా మండల అధ్యక్షులు ఎన్నిక



నిర్మల్ జిల్లా(వాయిస్ టుడే) జూన్ 15: దిలావర్పూర్ బీజేపీ మండల అధ్యక్షులు పిసారి శైలశ్వర్ అధ్యక్షాతన మండల బీసీ మోర్చా కార్యవర్గని ఎకగ్రవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ ఇందులో బీసీ మోర్చా మండల అధ్యక్షులు గా చిన్నబోయిన అనీల్ గారిని ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం లో ముత్యం రెడ్డి, వీరేష్,నరేష్ రెడ్డి, రామ్ సింగ్,రాథోడ్ సందీప్, అనీల్, టికజీ, నరేష్, ప్రశాంత్,చంద్రకాంత్, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా పల్లె ప్రగతి దినోత్సవం

## పారిశుద్ధ్య కార్మికులకు సేఫ్టీ కిట్లు పంపిణీ

దుబ్బాక (వాయిస్ టుడే) :జూన్ 15, సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం హబ్సిపూర్ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఘనంగా పల్లె ప్రగతి దినోత్సవాన్ని దుబ్బాక మండలం హబ్సిపూర్ గ్రామంలో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా పల్లె ప్రగతి కార్యక్రమం పురస్కరించుకొని గ్రామ సర్పంచ్ అస్క శ్రీనివాస్, గ్రామ సెక్రెటరీ రేవతి ఆధ్వర్యంలో గ్రామపంచాయతీకి కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం గ్రామ పారిశుద్ధ్య కార్మికులకు ఘనంగా సన్మానం చేసి పారిశుధ్య కార్మికులకు సేఫ్టీ కిట్లు, బట్టలు మరియు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. పారిశుద్ధ్యంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ప్రశంస పత్రాలను గ్రామ సర్పంచ్ అస్సక శ్రీనివాస్ సెక్రెటరీ కలసి ఉత్తమ పారిశుద్ధ్య కార్మికులకు ప్రశంస పత్రాలను అందజేశారు. అనంతరం గ్రామంలోని ANM ఆశ వర్కర్స్ అంగన్ వాడి డ్వాక్రా గ్రూప్ సి ఓ మహిళలకు ఘనంగా సన్మానించారు. తదనంతరం నూతన గ్రామపంచాయతీ



భవన నిర్మాణానికి భూమి పూజ చేశారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పారిశుద్ధ్య కార్మికులు రాత్రనక, పగలనక ప్రజలకు సేవలు అందిస్తున్నారని తెలిపారు. పారిశుద్ధ్య కార్మికులకు ఎంత చేసిన తక్కువేనని పేర్కొన్నారు. ప్రభుత్వం పారిశుద్ధ్య కార్మికుల ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. పారిశుద్ధ్య కార్మికులతోనే గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం జరుగుతుంది అన్నారు. అందులో భాగంగానే వారికి విలువైన సేఫ్టీ కిట్లను అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ బి .ఆర్.ఎస్. పార్టీ అధ్యక్షుడు బాలే%శీ%ల రామచంద్రారెడ్డి, వార్డు మెంబర్లు ఎరుపుల రేణుక, సోమిరెడ్డి శోభ, బొల్గాం పద్మ, బట్టు మమత, జోగురత్నం, బిట్ల చంద్రం, సూపర్ డెంట్ శ్యామల, ANM రాజ్యలక్ష్మి ఆశ వర్కర్స్ అంగన్వాడి కేంద్రం బాల్ లక్ష్మి సి ఓ లు తుమ్మల లక్ష్మి, గున కవిత, పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.

# బతుకమ్మలతో ఊరంతా సంబరాలు

**-పల్లె ప్రగతి కార్యక్రమంతో గ్రామాల్లో సమ్మిళిత అభివృద్ధి**

**-దేశానికే ఆదర్శంగా తెలంగాణ పల్లెలు**

**-విప్లవాత్మక మార్పులకు నాంది పలికిన పల్లె ప్రగతి**

**-జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**



రాజన్న సిరిసిల్ల/ వేములవాడ, జూన్ 15 (వాయిస్ టుడే)

రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ పల్లె ప్రగతి దినోత్సవాన్ని పురస్కరించుకుని చందుర్తి మండలం మూడపల్లి గ్రామంలో నిర్వహించిన వేడుకల్లో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, అదనపు కలెక్టర్ బి.సత్య ప్రసాద్ పాల్గొన్నారు. ముందుగా గ్రామ ప్రజలు బతుకమ్మలతో పండుగ వాతావరణంలో గ్రామ పంచాయితీ కార్యాలయం వరకు ర్యాలీగా తరలివచ్చారు.

గ్రామ పంచాయితీ కార్యాలయం ఆవరణలో జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, అదనపు కలెక్టర్ బి. సత్య ప్రసాద్ లు గ్రామ ప్రజలతో మమేకమై గ్రామంలో పల్లె ప్రగతి కార్యక్రమం అమలు ద్వారా సాధించిన అభివృద్ధి, సంభవించిన మార్పులు, తదితర అంశాలపై చర్చించారు.

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పల్లె ప్రగతి కార్యక్రమం ద్వారా ప్రతీ గ్రామ పంచాయితీకి పల్లె ప్రకృతి వనం, కంపోస్ట్ షెడ్, డంపింగ్ యార్డ్, వైకుంఠధామం, ట్రాక్టర్, తెలంగాణ క్రీడా ప్రాంగణం, ఎవెన్యూ ప్లాంటేషన్, పల్లె దవాఖాన, రైతు వేదికలను సమకూర్చుకున్నామని తెలిపారు. పల్లె ప్రగతి కార్యక్రమం ద్వారా గ్రామాల్లో జరిగిన సమ్మిళిత అభివృద్ధిని అందరికీ తెలపడం కోసం రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా తెలంగాణ పల్లె ప్రగతి దినోత్సవాన్ని జరపడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నిర్ణయం తీసుకున్నారని పేర్కొన్నారు. గ్రామ పంచాయితీ సిబ్బంది, పారిశుద్ధ్య కార్మికుల కృషి ద్వారానే గ్రామం నిత్యం పచ్చదనంతో ఫరిడవిల్లుతూ, పరిశుభ్రంగా ఉంటుందని అన్నారు. ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది సమన్వయంతో పని చేసి, గ్రామాలను మరింత అభివృద్ధి చేయడానికి పాటు పడాలని జిల్లా కలెక్టర్ కోరారు. అనంతరం జిల్లా కలెక్టర్ గ్రామ పంచాయితీ సిబ్బంది చేస్తున్న సేవలను అభినందిస్తూ, వారిని ఘనంగా సత్కరించారు. జిల్లా పంచాయితీ అధికారి ఎ.రవీందర్, జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డా.సుమన్ మోహన్ రావు, ఎంపీడీఓ రవీందర్, ఎంపీఓ ప్రదీప్, సర్పంచ్ అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.



## మాజీ ఎంపీపీ కూర వెంకటయ్యను పరామర్శించిన జెడ్పిటిసి పట్నం అవినాష్ రెడ్డి

చేవెళ్ల... జూన్15 వాయిస్ టుడే .ఇటీవల గుండెపోటుతో ఆస్పత్రిలో చికిత్స పొందిన

మాజీ ఎంపీపీ కూర వెంకటయ్యను పరామర్శించిన జెడ్పిటిసి పట్నం అవినాష్ రెడ్డి. కూర వెంకటయ్య తీవ్రమైన గుండె పోటుతో ఆస్పత్రిలో చేరగా ఆయనకు అవసరమైన వైద్యం దగ్గరుండి చేయించిన అవినాష్ ముద్దెంగూడలోని ఆయన ఇంటికి వెళ్లి పరామర్శించి మనోధైర్యం నింపారు. మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నక్క శ్రీనివాస్ గౌడ్, నాయకులు లింగం, పాపిరెడ్డి, సుదర్శన్, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారి వైద్యం కోసం ఆర్థిక సహాయం చేసిన తెలంగాణ యువ చైతన్య ఫౌండేషన్



రాజన్న సిరిసిల్ల /వేములవాడ, జూన్ 15 (వాయిస్ టుడే): వేములవాడ రూరల్ మండలం హనుమాజీపేట గ్రామానికి చెందిన సూర మహేష్ కుమారుడు రియన్ష్ పుట్టుకతోనే గుండెకి రంధ్రం ఉంది. గుండె ఆపరేషన్ చేయించడానికి ఆరోగ్యశ్రీలో చేయడానికి హాస్పిటల్ యాజమాన్యం ముందుకు రావడం జరిగింది. బెడ్ చార్జీలు, మందులకి అయ్యే ఖర్చుల నిమిత్తం తెలంగాణ యువ చైతన్య ఫౌండేషన్ ఆధ్వర్యంలో 11,000 వేలు ఆర్థిక సహాయం రాష్ట్ర పిఆర్వో దుద్దేటి రాకేష్ చేతుల మీదుగా అందివ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ఏక్సిక్యూటివ్ మెంబెర్స్ పసుల అంజి బాబు,వివేక్,రిక్కి,వేణు, ఫౌండేషన్ సభ్యులు పాల్గొన్నారు.

## భవన నిర్మాణ శంకుస్థాపన చేయుటకు ఈనెల 17న హైకోర్టు చీఫ్ జస్టిస్ ఉజ్జల్ బూయన్



మెదక్, జూన్ 15, 2023 వాయిస్ టుడే న్యూస్ : మెదక్ పట్టణంలోని కోర్టు సముదాయంలో 5 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న 3 వ అంతస్థు భవన నిర్మాణానికి శంఖు స్థాపన చేయుటకు రాష్ట్ర హై కోర్టు చీఫ్ జస్టిస్ ఉజ్జల్ భూయన్ ఈ నెల 17 న మెదక్ పట్టణానికి వస్తున్నారని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. చీఫ్ జస్టిస్ తో పాటు హై కోర్టు జడ్జీలు నవీన్ రావు, సంతోష్ రెడ్డి తదితరులు వస్తున్నారని వారు కోర్టు సముదాయంలో కార్యక్రమంతో పాటు చర్చి, ఏడుపాయల సందర్శించనున్న సందర్భంగా ఎలాంటి చిన్న లోటుపాట్లు జరగకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయవలసినదిగా సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించారు. గురువారం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో అధికారులంతా ఏర్పాటు చేసిన సమావేశంలో అదనపు కలెక్టర్లు ప్రతిమ సింగ్, రమేష్ లతో కలిసి అధికారులతో సమీక్షిస్తూ చీఫ్ జస్టిస్ తో పాటు పలువురు డిగ్నిటర్లు మెదక్ కు వస్తున్న సందర్భంగా ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్, ఫారెస్ట్ గెస్ట్ హౌస్ అన్ని హంగులతో సిద్ధం చేయాలని ఆర్ అండ్ బి ఇంజనీరుకు సూచించారు. ఎక్కడ క్షణం కూడా విద్యుత్ అంతరాయం కలగకుండా చూడాలని, జెనెరేటర్ సిద్ధంగా ఉంచాలని విద్యుత్ అధికారికి సూచించారు. . ఏడుపాయలలో పూర్ణ కుంభంతో స్వాగతం, దర్శనం, హరిత హొటల్ లో విశ్రమించుటకు తగు ఏర్పాట్లు చేయవలసినదిగా ఈఓ సాయి శ్రీనివాస్ కు సూచించారు. సి.జి. పర్యటించే ప్రాంతాలను శుభ్రం చేసి, సున్నపు లైన్ వేయవలసినదిగా మునిసిపల్ కమీషనర్ సూచించారు. వెంటిలేటర్ తో కూడిన ఒక ఆంబులెన్స్, మరో సాధారణ అంబులెన్స్ ఏర్పాటు చేయవలసినదిగా డిఎమ్ అండ్ హెచ్ ఓ కు సూచించారు. అందరు అధికారులు సమన్వయంతో పనిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమాఏశంలో ఆర్డీఓ లు సాయి రామ్, శ్రీనివాస్, ఆర్ అండ్ బి డీఈ వెంకటేష్, డిఎమ్ అండ్ హెచ్ ఓ చందు నాయక్, ఉద్యాన అధికారి నర్సయ్య, డీఫా రవి ప్రసాద్, మునిసిపల్ కమీషనర్ జానకిరామ్ సాగర్, ఏడుపాయల ఈఓ శ్రీనివాస్, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.



## ఘనంగా బట్టి విక్రమార్క పుట్టినరోజు

మేడ్చల్ ప్రతినిధి ( వాయిస్ టుడే ) జూన్ 15 : తెలంగాణ రాష్ట్ర పిసిసి సీఎల్పీ నేత బట్టి విక్రమార్క రాష్ట్ర ప్రజలందరి ఆశీస్సులు కూడగట్టుకుని నిండు నూరేళ్ల పాటు మరెన్నో జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకోవాలని సర్వ దేవతలను వేడుకుంటున్నామని రాష్ట్ర పిసిసి నాయకులు గడ్డం శ్రీనివాస్ అన్నారు రాష్ట్ర ప్రజల సమస్యలను తెలుసుకొని ప్రజలకు భరోసాను కల్పించడమే ఏకైక లక్ష్యంగా ఆదిలాబాద్ జిల్లా నుండి ఖమ్మం జిల్లా వరకు ఎండా మావులను లెక్కచేయకుండా నిరంతరాయంగా కొనసాగిస్తున్న పీపుల్స్ మార్చ్ పాదయాత్రకు అశేషమైన జనాదరణ లభిస్తున్న శుభ సందర్భంలో బట్టి విక్రమార్క 61 వ పుట్టినరోజు సందర్భంగా నల్గొండ జిల్లా నియోజకవర్గంలోని జి చెన్నారం గ్రామంలో ఉన్న శిబిరానికి రాష్ట్ర పిసిసి నాయకులు గడ్డం శ్రీనివాస్ గజ్వేల్ శంకర్ పలువురు నాయకులతో తరలివెల్లి భట్టి విక్రమార్కకు పూల గుచ్చాలు అందజేసి శాలువాలతో సత్కరించి కేక్ కట్ చేసి స్వీట్లు పంచి అంబరాన్ని అంటే సంబరాల మధ్య జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రసవాల శాతం పెంచేలా కృషి చేయాలి హై రిస్క్ కేసులపై ప్రత్యేక దృష్టి సారించాలి

**జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**



రాజన్న సిరిసిల్ల/ వేములవాడ, జూన్ 15 (వాయిస్ టుడే) : చందుర్తి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, అదనపు కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తో కలిసి వైద్య ఆరోగ్య శాఖ ద్వారా అమలవుతున్న కార్యక్రమాల ప్రగతిని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని సబ్ సెంటర్ ల వారీగా సమీక్ష నిర్వహించారు. ఆరోగ్య కేంద్రం పరిధిలో ఉన్న 10 సబ్ సెంటర్ల వారీగా గర్భిణీ స్త్రీల నమోదు, ప్రభుత్వ ఆసుపత్రులలో సంస్థాగత డెలివరీలు, క్షయ వ్యాధి బాధితుల గుర్తింపు, తదితర అంశాలను ఏఎన్ఎం లను అడిగి తెలుసుకున్నారు.గత నెలలో ఆరోగ్య కేంద్రం పరిధిలో ఎంత మంది గర్భిణీలు ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవించారు అనే వివరాలను కలెక్టర్ ఆరా తీశారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఏఎన్ఎం లు వారి ఆశా వర్కర్లతో సమన్వయం చేసుకుని క్షేత్ర స్థాయిలో గర్భవతుల ఆరోగ్య పరిస్థితులను ఎప్పటికప్పుడు గమనించుకుంటూ అప్రమత్తంగా ఉండాలన్నారు. గర్భవతుల నమోదుపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రసవాలన్నీ ప్రభుత్వ ఆసుపత్రులలో జరిగేలా చూడాలన్నారు. గత నెలలో మొత్తం 61 ప్రసవాలు జరిగాయని, ఈ నెలలో ఇప్పటివరకు 40 ప్రసవాలు జరిగాయని అధికారులు జిల్లా కలెక్టర్ కు వివరించారు. ముఖ్యంగా హైరిస్క్ కేసులకు అధిక ప్రాధాన్యతనిచ్చి, బాధిత గర్భిణీలకు మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించేందుకు జిల్లా ఆసుపత్రికి దగ్గరుండి తీసుకురావాలని సూచించారు. రక్తహీనత లోపాన్ని నివారించేందుకు పోషకాహారంతో కూడిన ఆహారం తీసుకునేలా గర్భిణీ స్త్రీలకు అవగాహన కల్పించాలని అన్నారు. క్షయ వ్యాధిగ్రస్తులను గుర్తించి, వారికి అవసరమైన చికిత్స, మందులు అందించాలని ఆదేశించారు. గత నెలలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో వంద శాతం ప్రసవాలు జరిగేలా కృషి చేసిన సనుగుల, మూడపల్లి సబ్ సెంటర్ల ఏఎన్ఎం లను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. నూతనంగా నిర్మిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవన నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. పనులు వేగవంతంగా చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం కలెక్టర్ వేములవాడ గ్రామీణ మండలం హన్మాజీపేట గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అదనపు కలెక్టర్ తో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. సీఎస్ఆర్ నిధులతో పాటు 5 లక్షల రూపాయలతో ఆరోగ్య కేంద్రంలో నీటి సరఫరా, కాంపౌండ్ వాల్, శానిటరీ, గేట్, తదితర సదుపాయాలు సమకూర్చినట్లు తెలిపారు. పునరుద్ధరించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం భవనాన్ని 5 రోజుల్లోగా ప్రారంభానికి సిద్ధం చేయాలని అన్నారు. జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డా.సుమన్ మోహన్ రావు, పంచాయితీరాజ్ ఈఈ సూర్య ప్రకాష్, తహశీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీఓ రాంరెడ్డి, మెడికల్ ఆఫీసర్ డా. దివ్యశ్రీ, తదితరులు ఉన్నారు.



## ప్రభుత్వ విద్యను బలోపేతం చేయండి

**పుస్తకాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలి**

**ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలి**

**ఏబీవీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వినయ్**

మక్తల్ జూన్ 15 (వాయిస్ టుడే): తెలంగాణరాష్ట్రంలో ఉన్న ప్రభుత్వపాఠశాలలను బలోపేతం చేయాలని ఏబివిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎస్.వినయ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను నిర్వీర్యం చేస్తూ పేద విద్యార్థులకు తీవ్ర అన్యాయం చేస్తుందని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలకు ప్రాధాన్యత ఇవ్వడం లేదని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కావా ల్సిన కనీస మౌలిక వసతులను కల్పించి వారికి మెరుగైన విద్యను అందించాలని ఆయన కోరారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలు ప్రారంభం అయిన తరుణంలో ప్రతి ప్రభుత్వ పాఠశాలలో మంచి నీటి వసతి, మరుగుదొడ్లు,లాంటి మౌలిక వసతులు కల్పించాలని కోరారు.

అదే విధంగా అన్ని ప్రభుత్వ పాఠశాలలో ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని ఆయన కోరారు.



## ఘనంగా పల్లె ప్రగతి దినోత్సవం పారిశుద్ధ కార్మికులకు సేఫ్టీ కిట్లు పంపిణీ

దుబ్బాక (వాయిస్ టుడే) : సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం ఆకారం గ్రామంలో దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఘనంగా పల్లె ప్రగతి దినోత్సవాన్ని దుబ్బాక మండలం ఆకారం గ్రామంలో తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఘనంగా పల్లె ప్రగతి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమం పురస్కరించుకొని గ్రామ సర్పంచ్ కాసా నాగభూషణం, ఉప సర్పంచ్, మహేందర్ గౌడ్, ఎంపిటిసి లక్ష్మీ-నారాయణ గౌడ్ వార్డ్ మెంబర్స్, గ్రామ సెక్రెటరీ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం గ్రామ పారిశుద్ధ్య కార్మికులకు ఘనంగా సన్మానం చేసి పారిశుద్ధ కార్మికులకు సేఫ్టీ కిట్లు , బట్టలు మరియు నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు. పారిశుద్ధ్యంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ప్రశంస పత్రాలను గ్రామ సర్పంచ్, కాసా నాగభూషణం, ఉప సర్పంచ్ మహేందర్ గౌడ్, ఎంపిటిసి, లక్ష్మీ-నారాయణ సెకరెటరీ, కలసి ఉత్తమ పారిశుద్ధ్య కార్మికులకు ప్రశంస పత్రాలను అందజేశారు. అనంతరం గ్రామంలోని ఆశా వర్కర్స్, అంగన్వాడీ డ్వాక్రా గ్రూప్ సి ఏ మహిళలు ,మరియు గ్రామ వివో, లీడర్స్ , మరియు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పాలుపంచుకున్నారు. పారిశుద్ధ్య కార్మికులు రాత్రనక పగలనక ప్రజలకు సేవలు అందిస్తున్నారని తెలిపారు. పారిశుద్ధ కార్మికులకు ఎంత చేసిన తక్కువేనని పేర్కొన్నారు. ప్రభుత్వం పారిశుద్ధ్య కార్మికులకు ఆరోగ్యానికి ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు. పారిశుద్ధ కార్మికులతోనే గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచుకోవడం జరుగుతుంది అన్నారు. అందులో భాగంగానే వారికి విలువైన సేఫ్టీ కిట్లను అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, గ్రామపంచాయతీ కార్యదర్శి, హై స్కూల్ చైర్మన్, మాజీ సర్పంచ్ మాజీ వార్డ్ మెంబర్స్ ఆశా వర్కర్లు అంగన్వాడీ టీచర్లు వివో లీడర్లు, CA లు, వివిధ పార్టీ నాయకులు, గ్రామ ప్రజలు, యూత్ నాయకులు ,ప్రజాప్రతినిధులు, ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.



## సొన్ గ్రామపంచాయతీ కార్యాలయంలో రసవత్తరంగా సాగిన గ్రామసభ

**గ్రామ సర్పంచును, సెక్రెటరీ నీ, నిలదీసిన గ్రామస్తులు.**

**గ్రామ సభకు హాజరుకాని అధికారులు**

నిర్మల్ జిల్లా(వాయిస్ టుడే) జూన్ 15: సొన్ మండల కేంద్రంలో గురువారం రోజున గ్రామ పంచాయితీ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన గ్రామ సభ రసవత్తరంగా సాగింది.గ్రామ సభ ప్రభుత్వా ఆదేశాల మేరకు రెండు నెలలకు ఒకసారి గ్రామ సభ నిర్వహించాలి కానీ సొన్ గ్రామ పంచాయితీ మాత్రం దీనికి వ్యతరేకంగా ఉందని గ్రామ ప్రజలు గ్రామ సర్పంచ్ ను గ్రామ పంచాయతీ సెక్రెటరీ నీ నిలదీసినారు .మొదట సెక్రెటరీ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసిన అభివృద్ధి కార్యక్రమాల పై చెప్పుకొచ్చారు.అంతవరకు విన్న గ్రామ యుకులు ఒక్కసారి కెవ్వుమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు మరియు స్కీములు అన్నింటినీ స్వాగిసిస్తున్నం కానీ ఒక్కోధానికి ఎంత వచ్చింది లెక్కలు చెప్పాలని సర్పంచ్ ను నిలదీసినరు.దాంతో ఉక్కిరి బిక్కిరి అయిన సర్పంచ్ ,సెక్రెటరీ, గ్రామ ప్రజలకు సరైన సమాధానం చెప్పలేక సభ ముగింపు చెప్పి వీళ్తుంటే అడ్డుకునే వినకుండా వెళ్లి పోయినారు.దీంతో గ్రామ ప్రజలు గ్రామ సర్పంచ్,పై గ్రామ సెక్రెటరీ ,లపై స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు.ఈ కార్యక్రమంలో ఛైర్మెన్ కృష్ణ ప్రసాద్ రెడ్డి, ఉప సర్పంచ్ రాజేశ్వర్,AMC డైరెక్టర్ %జీ% రాజేశ్వర్, అంబజి, వార్డ్ సభ్యులు , వైద్య సిబ్బంది , ఆశ వర్కర్స్ , అంగన్వాడీ సిబ్బంది గ్రామ ప్రజలు యువకులు, పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎంపీడీవో కార్యాలయంలో వినతి పత్రం అందించిన గ్రామస్తులు

నిర్మల్ జిల్లా (వాయిస్ టుడే) జూన్ 15: సొన్ మండల కేంద్రంలో గురువారం గ్రామ పంచాయితి సమావేశ మందిరంలో నిర్వహించిన గ్రామ సభలో ప్రజలు అడిగినా ప్రశ్నలకు గ్రామ సర్పంచ్ ,గ్రామ పంచాయితి సెక్రెటరీ , సమాధానాలు చెప్పలి .కానీ సమాధానం చెప్పలేక సభకు ముగింపు పలకి వెళ్లిపోగా గ్రామ ప్రజలు కోపోగృతులై వెంటనే %వీూణూ% కార్యాలయంలో వారి ఇద్దరి పై ఫిర్యాదు చేసినరు .ప్రజలతో ఎన్నుకో బడ్డ గ్రామ ప్రథమ పౌరుడు తప్పులు చేస్తున్న గ్రామ సర్పంచ్ తో కుమ్మక్కై వత్తాసు పలుకుతున్నా సెక్రెటరీ గ్రామ సభలు నిర్వహించాలేని వీరి చర్యలు తీసుకోవాలని స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు.

# మన పల్లెల రూపు రేఖలను మార్చిన పల్లె ప్రగతి!

**-పల్లె ప్రగతి కార్యక్రమం దేశానికే ఆదర్శం!**

**సుపరిపాలన పల్లె ప్రగతి ద్వారానే సాధ్యమయ్యింది!**

**శాసనసభ్యులు చెన్నమనేని రమేష్ బాబు**



రాజన్న సిరిసిల్ల/ వేములవాడ, జూన్ 15 (వాయిస్ టుడే)

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా పల్లె ప్రగతి దినోత్సవం సందర్భంగా మేడిపల్లి మండలం కొండాపూర్, విలాయతబాద్, మాచాపూర్ గ్రామాలలో నిర్వహించిన పల్లె ప్రగతి దినోత్సవ కార్యక్రమాలలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న శాసనసభ్యులు చెన్నమనేని రమేష్ బాబు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గణనీయమైన మార్పు జరిగిందని తెలంగాణ ఉద్యమంలో సకల జనులు అందరం కలిసి పోరాడి కేంద్రాన్ని ఒప్పించి కెసిఆర్ నాయకత్వంలో రాష్ట్రాన్ని సాధించుకొని అభివృద్ధి పథంలో దూసుకెళ్తున్నామని అన్నారు. తెలంగాణ సాధించుకొని పది సంవత్సరాలు అవుతున్న సందర్భంలో ముఖ్యమంత్రి కేసీఆర్ సూచనలతో దశాబ్ది ఉత్సవాలు జరుపుకుంటున్నామని దానిలో భాగంగా నేడు పల్లె ప్రగతి దినోత్సవం సందర్భంగా నాడు పల్లెలు ఎలా ఉండే నేడు ఎలా ఉన్నాయి మనకు అనేది మన కళ్ళముందే కనిపిస్తోందని అన్నారు. ఒక్క కొండాపూర్ గ్రామంలో 6000 క్వింటల వరి ధాన్యం పండితే నేడు 16 వేల క్వింటల్లా వరి ధాన్యం పండుతోదంటే మాములు విషయం కాదని బాగా ఆలోచించాల్సిన విషయం అని పండించిన వరి ధాన్యాన్ని కేంద్రం కొనలేమని చెబితే రైతుకు నష్టం కలగకూడదని ప్రతి గింజను రాష్ట్ర ప్రభుత్వం కొంటున్నదని అన్నారు. రైతులకు పెట్టుబడి సాయం కింద రైతుబంధు అనుకోకుండా రైతు చనిపోతే ఐదు లక్షలు ఇచ్చే రైతు బీమా అంతేకాకుండా పల్లె ప్రకృతి వనాల ద్వారా మొక్కలను నాటి పర్యావరణాన్ని కాపాడు కుంటున్నామని అన్నారు. సాగునీరు తాగునీరు విద్య వైద్యం ఉపాధి రవాణా అన్ని రంగాలలో వేగంగా అభివృద్ధి చెందుతున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రం అని అన్నారు. పల్లె ప్రగతిలో భాగంగా వైకుంఠ దామాలు, నర్సరీలు, క్రీడా ప్రాంగణాలు, జిమ్ లు, పల్లె దవాఖానలు, మన ఊరు-మన బడి, ఇలా అన్ని రంగాలలో పల్లెలు సౌకర్యంగా ఆహ్లాదకరంగా మారుతున్నాయని అన్నారు. వచ్చే జులై మాసంలో గృహలక్ష్మీ కార్యక్రమం ప్రారంభంకాబోతున్నదని 3 లక్షలతో ఎవరి జాగల వాళ్ళు ఇండ్లు కట్టుకునే విధంగా అలాగే బీసీ బంధు చేతివృత్తుల కులాల వారికి 1లక్ష రూపాయలు ప్రోత్సాహ%శీ% అందించే కార్యక్రమం కూడా వచ్చే మాసంలో ప్రారంభమవుతుందని అలాగే దళితబంధు మొదటి దఫాలో 100 యూనిట్లు మంజూరు చేసుకున్నాం వచ్చే మాసంలో 1100ల దళితబంధు యూనిట్లు మంజూరు కాబోతున్నాయని పారదర్శకంగా అందరికీ అన్ని పథకాలు అందిస్తామని అన్నారు. మాచపూర్ గ్రామాలలో 40లక్షలతో గ్రామ పంచాయతీ భావన నిర్మాణాలకు భూమిపూజ చేసారు. జెడ్.పి వైస్ చైర్మన్ ఒద్దినేని హరి చరణ్ రావు, ఎంపిపి దోనకంటి ఉమాదేవి,మార్కెట్ కమిటీ చైర్మన్ ఉదగిరి రమ్య, మండల అధ్యక్షులు క్యాతం సత్తిరెడ్డి, సర్పంచ్లు, ఎంపిటిసీలు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు, పాల్గొన్నారు.

## యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి ఆలయానికి గ్రీన్ యాపిల్ అవార్డుపై ప్రభుత్వ విప్ గొంగిడి సునిత హర్షం



భువనగిరి,జూన్ 15 (వాయిస్ టుడే ప్రతినిధి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్మించిన యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహస్వామి వారి ఆలయానికి లండన్‌కు చెందిన గ్రీన్ ఆర్గనైజేషన్ సంస్థ ఇంటర్నేషనల్ బ్యూటీఫుల్ బిల్డింగ్స్ గ్రీన్ యాపిల్ అవార్డు ప్రకటించడం సంతోషంగా ఉందన్నారు. సీఎం కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలోనే ప్రముఖ క్షేత్రమైన యాదాద్రీశుడి ప్రధానాలయాన్ని ఆరేళ్ళ పాటు స్వయంగా పరిశీలించి అద్భుత నిర్మాణం చేశారని, ఇప్పుడు ఈ క్షేత్రాన్ని ప్రపంచ దేశాల్లోని భక్తులు వచ్చి చూసిన తరువాత ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు. దేశంలోనే మొదటిసారిగా ఈ గ్రీన్ అవార్డును యాదాద్రి క్షేత్రం దక్కించుకోవడంతో మరింత ఖ్యాతి పెరిగిందన్నారు. నిత్యం తెలంగాణాతో పాటు వివిధ రాష్ట్రాలకు చెందిన భక్తులు, ఆస్ట్రేలియా, అమెరికా, కెనడా, ఇటలీ, మలేషియా వంటి దేశాలకు చెందిన భక్తులు సైతం అధికంగా దర్శించుకుంటున్నారని,సీఎం కేసీఆర్ ఎంతో కష్టపడి ఆలయాన్ని పునః నిర్మాణం చేసినందుకు భక్తులు సంతోషపడుతున్నార న్నారు. ఇప్పుడు గ్రీన్ యాపిల్ అవార్డు రావడం పట్ల మరింత ఆనందాన్ని పొందుతున్నారని, దేశంలో ఏ రాష్ట్రంలో కూడ ఏ దేవాలయానికి ఈ అవార్డు రాలేదని, కానీ యాదాద్రి ఆలయానికి రావడం గొప్ప విషయమని,యాదాద్రీశుడి ఆలయ అభివృద్ధిలో నాతో పాటు ఆలేరు నియోజకవర్గ ప్రజలు సైతం భాగస్వాములు కావడం అదృష్టవంతులుగా భావిస్తున్నామన్నారు. స్వయం పాలనలో తెలంగాణ రాష్ట్రానికి ఎన్నో జాతీయ, అంతర్జాతీయ అవార్డులు వస్తున్నాయని,సీఎం కేసీఆర్ అభివృద్ధి, సంక్షేమానికి నిదర్శనం ఈ అవార్డులే సాక్ష్యమని ఆమె చెప్పారు.



## బొడ్రాయి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి గంగుల


కరీంనగర్ రూరల్ మండలంలోని గోపాల్ పూర్ గ్రామంలో శ్రీ లక్ష్మి, మహాలక్ష్మి బొడ్రాయి విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ గారు..మంత్రి గారి వెంట మనకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్..ఎంపిపి తిప్పర్తి లక్ష్మయ్య, మండల పార్టీ అధ్యక్షుడు, పాక్స్ చైర్మన్ శ్యామ్ సుందర్ రెడ్డి, దుర్షెడ్ పాక్స్ చైర్మన్ గోనె నర్సయ్య, గ్రామ సర్పంచ్ ఉరడి మంజుల - మల్లారెడ్డి, ఉప సర్పంచ్ లు శ్రీకాంత్, సుంకిషాల సంపత్ రావు తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు సంకెళ్లు వేసిన కెసిఆర్‌కు ప్రజలే బేడీలు వేస్తారు

### భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి

**డీసీపీ రైతులకు క్షమాపణ చెప్పాలి**

**బి ఆర్ ఎస్ ఎస్ ప్రభుత్వం ఉండేది మరో ఆరు నెలలు మాత్రమే**



భువనగిరి,జూన్ 15 (వాయిస్ టుడే ప్రతినిధి) :- త్రిబుల్ ఆర్ రోడ్డు భూనిర్వాసితులు న్యాయం కోసం నిరసన తెలిపిన రైతులను అరెస్టు చేసి నాన్ బె లేబుల్ కేసులు బనాయించి చేతులకు సంకెళ్లు వేసి కోర్టుకు తీసుకువచ్చిన కెసిఆర్ ప్రభుత్వానికి రానున్న ఎన్నికల్లో ప్రజలు తగిన బుద్ధి చెప్పి బేడీలు వేస్తారని భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి హెచ్చరించారు. 14 రోజుల రిమాండ్ అనంతరం బెయిల్ పై విడుదలైన నలుగురు రైతుల ఇళ్లలోకి వెళ్లి ఎంపీ వెంకటరెడ్డి పరామర్శించారు. సంకెళ్లతో ఉన్న రైతులను చూసి రాష్ట్రంలోని రైతాంగమంతా కన్నీళ్లు పెట్టుకుందని అన్నారు. మీకు అండగా తాను కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుంది అధైర్య పడొద్దు అని ధైర్యం చెప్పారు . బాధిత రైతులకు న్యాయం జరిగేంత వరకు పోరాటం చేద్దామని అన్నారు. రైతులకు బేడీలు వేయించిన అధికార పార్టీ నాయకులు యాదాద్రి జిల్లాలో ఎలా తిరుగుతారో ప్రజలే చూసుకుంటారని అన్నారు జైలుకెళ్లిన రైతులు రైతులే కాదని డిసిపి చేసిన ప్రకటన పట్ల ఎంపీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. డీసీపీ తక్షణమే రైతులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. జైలుకెళ్లిన వారంతా రైతులేనని ఐపీఎస్ చదువుకున్న డిసిపి జ్ఞానం లేకుండా మాట్లాడడం సరైనది కాదన్నారు మంత్రులు ఎమ్మెల్యేలు చెప్పిన విధంగా అధికారులు పని చేయకూడదని అదేవిధంగా చేసి ప్రజలను ఇబ్బందుల గురి చేస్తే రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తుంచుకోవాలని అని అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ కు పోయేకాలం వచ్చింది కాబట్టి ఓ ఆర్ ఆర్ ను అమ్మేశాడని దీంతోనే రాష్ట్రం ఎంత దివాలా స్థితిలో ఉందో అర్థం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఓ ఆర్ ఆర్ లు కెసిఆర్ లక్షల కోట్ల కుంభకోణానికి పాల్పడ్డాడని ఆరోపించారు ఇప్పుడున్న ఎమ్మెల్యేలలో ఏ ఒక్కరు కూడా గెలిచే ప్రసక్తి లేదని ఆరు నెలల్లో టిఆర్ఎస్ ప్రభుత్వం కూలిపోయి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రానున్నదని కోమటిరెడ్డి జోష్యం చెప్పారు. విలేకరుల సమావేశంలో పిసిసి జనరల్ సెక్రెటరీ పోత్నక్ ప్రమోద్ కుమార్ టిపిసిసి డెలిగేట్ మెంబర్ తంగెళ్లపల్లి రవికుమార్ ఆలేరు నియోజకవర్గ ఇన్చార్జ్ బీర్ల ఐలయ్య బీబీనగర్ కాంగ్రెస్ నాయకులు పంజాల రామాంజనేయులు గౌడ్ మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగీర్ పల్లెర్ల యాదగిరి పిట్టల బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు.



## రాజన్న ఆలయ ఉద్యోగులకు ఎమ్మెల్యే చెన్నమనేని ఘన సన్మానం

**క్రికెట్ టోర్నమెంటులో విజేతగా నిలిచిన ఆలయ ఉద్యోగుల టీంకు అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే రమేష్ బాబు**

రాజన్న సిరిసిల్ల/ వేములవాడ, జూన్ 15 (వాయిస్ టుడే) : తెలంగాణ ధశాబ్ది ఉత్సవాల సందర్భంగా దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్త క్రికెట్ టోర్నమెంట్ లో ఫైనల్ మ్యాచ్ లో విజేతగా నిలిచిన రాజన్న ఆలయ ఉద్యోగుల టీమ్ నాగుల మహేష్ కెప్టెన్సీ లో ఒన్నారం భాస్కర్ ,ఎడ్ల శివ సాయి,అరుణ్ కుమార్,పురాణం వంశీ ,సిద్దు,పవన్ కుమార్,భజరంగ్ ,రాము, వినయ్ సుధాకర్ ,రాజు,గౌతమ్ లను ను ఈ రోజు ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు అభినందనలు తెలిపి శాలువతో సత్కరించారు . టీఎన్జీఓ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉపాధ్యాయుల చంద్రశేఖర్ , ఆలయ ఉద్యోగుల యూనియన్ ప్రధాన కార్యదర్శి కూరగాయల శ్రీనివాస్ ,ఎలక్ట్రిల్ ఏఈ ద్వారక శేఖర్ ,ఏ ఈ రాంకిషన్రావు,శ్రీరాములు నటరాజు లతోపాటుగా అర్చక స్వాములు దుమాల శ్రీనివాస్, పురాణము నరేందర్ ,ప్రతాప శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

## ధర్మాజీపేటలో ఎరుకల సంఘం ం నూతన కార్యవర్గం ఎన్నిక

దుబ్బాక (వాయిస్ టుడే): జూన్ 15, సిద్దిపేట జిల్లా దుబ్బాక మున్సిపల్ ధర్మాజీపేట 9వ వార్డులో గురువారం ఎరుకల సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా వనం మహేష్, ఉపాధ్యక్షులుగా కుర్ర సుధాకర్, కోశాధికారిగా వనం ఉదయ్ కుమార్, ప్రధాన కార్యదర్శిగా కుర్ర స్వామి, లను ఎన్నుకున్నారు ఈ కార్యక్రమంలో ధర్మాజీపేట వార్డు ఎరుకల సంఘం సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## శరవేగంగా చేగుంట దౌల్తాబాద్ బీటీ రోడ్డు అభివృద్ధి పనులు

**22 కోట్ల 40 లక్షల కేంద్ర ప్రభుత్వ నిధులతో కొనసాగుతున్న పనులు**

**కన్యారం వద్ద బీటీ రోడ్డు అభివృద్ధి పనులను పరిశీలించిన దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు**

దుబ్బాక (వాయిస్ టుడే) :జూన్ 15, చేగుంట మండలం కర్ణంపల్లి ఎల్లమ్మ దేవాలయం నుండి దౌల్తాబాద్ వరకు కేంద్ర ప్రభుత్వ నిధులు సెంట్రల్ రోడ్డు ఫండ్ లో భాగంగా సుమారు 22 కోట్ల 40 లక్షలతో రోడ్డు మంజూరు అయ్యింది. కర్నాలపల్లి ఎల్లమ్మ దేవాలయం నుండి కన్యారం, రాంపూర్, గొల్లపల్లి, మీదుగా దౌల్తాబాద్ వరకు రోడ్డు పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. ఈరోజు సాయంత్రం దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు గారు సంబంధిత అధికారులతో కలిసి బీటి రోడ్డు అభివృద్ధి పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని సంబంధిత అధికారులకు కాంట్రాక్టర్ను ఆదేశించారు. దుబ్బాక సమగ్ర అభివృద్ధి తన ప్రథమ లక్ష్యమని దుబ్బాక నియోజక వర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నామని తెలిపారు...



## రీజినల్ రింగ్ రోడ్ల సాకుతో రైతుల నుండి వందల ఎకరాల భూములు లాక్కొని బ్రోకరిజం చేస్తున్న ప్రభుత్వ పాలకులు

**హుజురాబాద్ బిజెపి ఎమ్మెల్యే ఈటెల రాజేందర్**

**భువనగిరి త్రిబుల్ ఆర్ రైతులకు న్యాయం చేసే వరకు రైతులు వెంట నేనుంటా**

భువనగిరి,జూన్ 15 (వాయిస్ టుడే ప్రతినిధి) :- రోడ్లకు ప్రాజెక్టులకు ఎవ్వరూ అడ్డు కాదనీ,ప్రతీ సారి అభివృద్ధి కోసం ఒకే ప్రాంతం పై పడి రైతుల ఉసురు తీయవద్దని హుజురాబాద్ బిజెపి ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ అన్నారు. రాయగిరిలోని త్రిభుల్ ఆర్ భూ భాదిత రైతులను పరామర్శించడానికి హుజురాబాద్ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ గురువారం భువనగిరికి వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రీజినల్ రింగ్ రోడ్డుకు డబ్బులు కేంద్రం ఇస్తుందని,భూ సేకరణ మాత్రం రాష్ట్రం చేస్తుందని, రైతులకు అనుకూలంగా చేయాలి కానీ రైతులను ఇబ్బందులు పెడితే ఏ ప్రభుత్వం కూడా బాగుపడదని ఆయన అన్నారు. త్రిబుల్ ఆర్ రైతులకు తగు న్యాయం చేయాలని ఒక వైపు రైతులు పోరాటం చేస్తుంటే వారి సమస్యను పరిష్కరించకుండా వారిని నాన్బెయిలబుల్ కేసులు పెట్టి వారిని జైల్లో పెట్టడం రాష్ట్ర ప్రభుత్వానికి ఇది ఎంతవరకు సమంజసమని,రానున్న ఎన్నికల్లో కేసీఆర్ కు ప్రజలే తగిన బుద్ధి చెప్పే సమయం ఏర్పడిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఏ రైతుల సమస్యలు పరిష్కరించమని సామరస్యంగా ధర్నాలు చేస్తుంటే వారిని జైల్లో పెట్టి వారి సమస్యలు పరిష్కరించకుండా ఇకముందు జరిగే ఎన్నికల్లో అధికార పార్టీ నాయకులు ఏ ముఖం పెట్టుకుని తిరుగుతారని ఆయన అన్నారు.

అధికారం మీ అబ్బ అయ్యా ఇవ్వళే ప్రజలు ఇచ్చారు, అలాంటి రైతుల భూములను లాక్కోవడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఎవరిని ఆయన ప్రశ్నించారు. త్రిబుల్ ఆర్ రింగ్ రోడ్ కింద రైతుల వద్ద నుంచి కేసీఆర్ ఐదు వందల ఎకరాల భూమిగుంజుకున్నారని, ప్రభుత్వ పాలకులంతా ల్యాండ్ బ్రోకర్లు గా మారరని,కోట్ల రూపాయల భూములను గుంజుకొని రైతులకు లక్షల రూపాయల లక్షల రూపాయలు ఇవ్వడం ఏమిటి అని, రైతుల అలైన్మెంట్ మార్చకుండా, రైతులు ఒప్పుకుంటే మార్కెట్ వ్యాల్యుకు డబ్బులు రెండు మూడు అంతలు ఇవ్వాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వంలో అర్ధ రాత్రి కడుపు నొప్పి లేస్తే గోలి దొరకదు కానీ, రాత్రింబవళ్ళు లిక్కర్ దోరికేటట్లు కేసీఆర్ చేసిండని, తెలంగాణలో చాలా మంది తాగుడుకు బానిసైంద్రు,ఎన్నో కుటుంబాలు చిందరవందరవుతున్నాయన్నారు. 2023 వరకు మాత్రమే నీకు అధికారం ఇచ్చారు ఇక రానున్న ఎన్నికల్లో ప్రజలు నీకు తగిన బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందని ఆయన అన్నారు. ఏది ఏమైనా సరే యాదాద్రి భువనగిరి జిల్లా త్రిబుల్ ఆర్ రైతులను వారి బాధలను జిల్లా కలెక్టర్ ముందు వెళ్లదీసుకుంటుంటే, సంబంధిత జిల్లా మంత్రి జగదీశ్వర్ రెడ్డి,భువనగిరి ఎమ్మెల్యే పైల్ల శేఖర్ రెడ్డి లు వారి సమస్యలు పరిష్కరించకుండా రైతులను లాఠీలతో కొట్టించి వారిని నాన్ బేలబుల్ కేసులు బుక్ చేసి వారిని అక్రమంగా అరెస్టు చేసి వారిని జైల్లో పెట్టడం ప్రభుత్వ పాలకులకు సమంజసమేనా అని, ఇక జరిగే ఎన్నికల్లో ఈ నాయకులు ప్రజల వద్దకు ఏ ముఖం పెట్టుకొని వెళ్తారని,రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో బిజెపి అధికారంలోకి రావడం ఖాయమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు గూడూరు నారాయణరెడ్డి,కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి,బిజెపి భువనగిరి పట్టణ అధ్యక్షులు పాదరాజు ఉమా శంకర్ రావు బిజెపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


## మూడవ వార్డు కౌన్సిలర్ మట్ట మల్లారెడ్డి, లక్ష్మయ్య తండ్రి బాలయ్య, కుటుంబానికి చేదోడు వాదోడిగా 5000 వేల ఆర్థిక సహాయం

దుబ్బాక( వాయిస్ టుడే) :జూన్ 15, సిద్దిపేట జిల్లా దుబ్బాక టౌన్ పురపాలక సంఘం చెల్లాపూర్ రెండో వార్డుకు చెందిన కంకణాల లక్ష్మయ్య తండ్రి బాలయ్య పంట చేను కాడ బోర్లు వేసి ఫెయిల్ అవ్వడం వలన అప్పులు చేసి ఎలా కట్టాలో అర్థం కాక మనస్థాపంతో అతను మరణించడం జరిగింది. మరణించిన విషయం తెలుసుకొని మూడవ వార్డు కౌన్సిలర్ మట్ట మల్లారెడ్డి అతని కుటుంబానికి చేదోడు వాదోడుగా 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేసి నా ఘనత మన మూడవవాడు కౌన్సిలర్ మట్ట మల్లారెడ్డిది వారి కుటుంబానికి ప్రభుత్వ పరంగా గాని ఇతర ప్రైవేటు ఇన్సూరెన్స్ బ్యాంకులో ఇన్సూరెన్స్ డబ్బులు వచ్చేటివి ఉంటే వాటి పత్రాలు ఇవ్వమని చెప్పాడు ఆ కుటుంబానికి ఎల్లవేళలా నేను ఆదుకుంటానని భరోసా కల్పించే విధంగా సహాయ సహకారాలు అందిస్తానని గుండె నిబ్బరం చేసుకొని ధైర్యంగా ఉండాలని వారి యొక్క కుటుంబానికి భరోసా కల్పించారు. అంతేకాకుండా నా వంతు సహాయం ఎల్లప్పుడూ ఉంటదని తెలియజేశారు.....

# తెలంగాణ ఉద్యమకారులైన అరుణోదయ నాయకులు విమలక్క, మోహన్ బైరాగి లపై ఊపా కేసు ఎత్తేయాలి

కూకట్ పల్లి ,జూన్15: తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమాన్ని అణచడానికి ప్రజా గాయని,అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య (ఎ సి ఎఫ్) రాష్ట్ర అధ్యక్షురాలిగా ఉన్న విమలక్క పై 2010లో నక్సలైట్ ముద్ర వేసి సమైక్యాంధ్ర పాలకులు పెట్టిన కేసును తలదన్నే విధంగా తెలంగాణ రాష్ట్ర పోలీసులు సరికొత్తగా మావోయిస్టు ముద్ర వేసి నేడు అరుణోదయ రెండు రాష్ట్రాల గౌరవాధ్యక్షురాలుగా ఉన్న విమలక్క, తెలంగాణ అధ్యక్షుడు మోహన్ బైరాగి లపై ఊపా తో పాటు ఆయుధాల చట్టం, రాజ్యాన్ని కూల ద్రోసే కుట్ర చేశారనే 120(బి) కేసులను కూడా ప్రయోగించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య(ఎ సి ఎఫ్) నాయకులు తెలియజేశారు. మా అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య నాయకుల పేర్లు పెట్టి జనం పాటల గొంతునులుమాలనే దురుద్దేశాలను విడనాడాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.

ములుగు జిల్లా తాడ్వాయి పోలీస్ స్టేషన్ పరిధిలో మావోయిస్టు దళం వదిలేయగ దొరికాయంటున్న డైరీలో 163 పేర్లు ఉన్నాయని క్రైమ్ నంబర్ 152/2022 అక్టోబర్లో పోలీసులు నమోదు చేసిన కేసులో అరుణోదయ నాయకులైన విమలక్క, మోహన్ బైరాగి ల పేర్లుఉన్నాయని కూడా చెప్పడం మమ్మల్ని ఆశ్చర్యపరిచింది. ఇందులో మహిళా నాయకురాలు వి.సంధ్య, విశ్రాంత ఆచార్యులు-హక్కుల నాయకులు హరగోపాల్ చివరికి హైకోర్టు స్పెషల్ డిసిగ్నేటెడ్ అడ్వకేట్ రఘునాథ్ గార్ల పేర్లు ఉండటం చూస్తే ఇది పోలీసులు పండివార్చిన కుట్ర అని తెలిసిపోతుంది. అందుకే ఈ అక్రమ కేసులో అరుణోదయ నాయకుల పేర్లు ఎత్తేసి, ఎఫ్.ఐ.ఆర్ ను రద్దు చేయాలని, తెలంగాణ




రాష్ట్రంలో ఊపా, దేశద్రోహం (124(ఏ)) లాంటి కేసులను అమలు పరచరాదని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాం.

2010లో మూర్తి శ్రీనివాస్ రెడ్డి జేబులో విమలక్క పేరిట ఉన్న ఒక పత్రిక వార్త క్లిప్పింగ్ దొరికిందని ఆనాడు సమైక్యాంధ్ర పాలకులు నేటి కామారెడ్డి జిల్లా దేవునిపల్లి పోలీసులచే విమలక్క పై కుట్రపూరితంగా కేసు బనాయించారు. ఇప్పుడు డైరీలో పేర్లున్నాయంటూ తాడ్వాయి పోలీసులు ప్రకటిస్తున్నారు. ఈ రెండు ప్రకటనలకు మౌలికంగా తేడా లేదు. హిందుత్వ పేరిట సాగుతున్న ఫాసిస్టు విధానాలకు వ్యతిరేకంగా ఏర్పడిన ఫోరమ్ అగైన్స్ట్ ఫాసిస్ట్ హిందుత్వ ఆఫెన్స్ (ఫాఫో) కమిటీలో విమలక్క సభ్యురాలు కాదు.ఫాఫో అనేది మావోయిస్టుల సంఘమూ కాదు. హిందుత్వ ఫాసిస్టు రాజకీయాలను, ఫాసిస్టు విధానాలను వ్యతిరేకించే డజన్ల కొలది ప్రజా సంఘాలు, సాంస్కృతిక సంఘాలు కలిసి ఏర్పడ్డ వేదిక అది. ఇప్పుడు ఆ వేదిక కూడా చురుగ్గా లేదు. ఆ వేదిక నిర్వహించిన సభల్లో పాల్గొనడమే నేరం కాదు. ఆ మేరకు నరేంద్ర మోడీని ఫాసిస్టుగా అభివర్ణించిన బిఆర్ఎస్ నాయకులే, అదేవిధంగా వ్యతిరేకించిన వారిపై మావోయిస్టు ముద్ర వేస్తున్నారు. ఇది ఎంతో శోచనీయం.

అందుకే ఈ ప్రజా పాటల గొంతులపై ఉక్కు పాదం మోపాలనే పాలకుల కుట్రలను వ్యతిరేకిస్తూ విమలక్క, మోహన్ బైరాగిలపై పెట్టిన ఈ కేసును ఎత్తివేయాలని, ఊపా చట్టాన్ని తెలంగాణలో అమలు చేయరాదని కోరుతూ ముందుకు రావాలని ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు, ప్రజాసంఘాలు, హక్కుల సంఘాల వారందరికీ విజ్ఞప్తి చేస్తున్నాం. తాడ్వాయి పోలీసులు విడుదల చేసిన ఎఫ్ఐఆర్ ను బేషరతుగా ఎత్తేయాలని డిమాండ్ చేస్తున్నాం. ఇటీవల అక్రమంగా అరెస్టు చేసిన న్యాయ శాస్త్ర విద్యార్థి సిరిసిల్ల పోకల సాయికుమార్ పై నమోదైన తప్పుడు కేసులు ఎత్తేసి అతనిని విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామని తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్సూర్,జంట నగరాల అధ్యక్షుడు పోతుల రమేష్ ప్రధాన కార్యదర్శి రాకేష్ పత్రికా ప్రకటన విడుదల చేశారు.

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మృతి



కోదాడ/నడిగూడెం:: జూన్15 (వాయిస్ టుడే): నడిగూడెం మండలం రామాపురం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తిప్పిరెడ్డి బసవి రెడ్డి (93) గత కొంతకాలంగా అనారోగ్యాన్ని గురై గురువారం సాయంత్రం మృతి చెందారు. ఆయన మృతి పట్ల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు బూతుకూరి వెంకట్ రెడ్డి, రామాపురం ఎంపీటీసీ నడిగూడెం ఎంపీపీ యాతాకుల జ్యోతి మధుబాబు, సీనియర్ జర్నలిస్ట్ ,రైతు సంఘం జిల్లా నాయకులు ఏనుగుల వీరాంజనేయులు, గ్రామ సర్పంచ్ గుజ్జా అనసూయమ్మ, మాజీ సీఈవో పొన్నం ఏసయ్య, నడిగూడెం సింగిల్ విండో డైరెక్టర్ చిన్నకోటిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు అల్వాల రామారావు, వివిధ పార్టీల నాయకులు విప్పల నాగిరెడ్డి , టిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు మునగా గోవిందు, శ్రీకాంత్ రెడ్డి, సంతాపం తెలిపి నివాళు లర్పించారు.

## స్థానిక సమస్యలను వెంటనే పరిష్కరించాలి
## ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఇంటింటి సర్వేలి

వరంగల్ : 44వ డివిజన్లో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ప్రజా నాట్య మండలి జిల్లా అధ్యక్షులు దాసారపు అనిల్ ఇంటింటికి తిరిగి ప్రజల సమస్యలు తెలుసుకొని ఆ సమస్యలపై పరిష్కారం కోసం పోరాటం చేయడానికి ప్రజాసంఘాలు సంసిద్ధమవుతున్నాయి అని అన్నారు అందుకుగాను 44వ డివిజన్ బట్టుపల్లి అమ్మవారి పేట్ అల్లిపూర్ సింగారంలో పలురకాల సమస్యలతో నిరుపేద ప్రజలు సతమతమవుతున్నారు ఈరోజు ఉన్న ప్రభుత్వాల వల్ల నిరుపేదలు అయినటువంటి ప్రజలు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు పెన్షన్ కు అర్హులైనటువంటి వృద్ధులకు పెన్షన్ రావడం లేదు డ్రైనేజీ సమస్య నిరుద్యోగ సమస్య ఇంటి జాగ సమస్య అదేవిధంగా డబల్ బెడ్ రూమ్ ఇస్తాం అన్నటువంటి ప్రభుత్వం ఈరోజు నిమ్మకు నీరు ఎత్తునట్టుగా కాలం గడపడం జరుగుతున్నది అన్నారు దానికి గాను ప్రజలందరూ ఏకమై సర్వేకు వెళ్ళినటువంటి ప్రజాసంఘాలకు మంచి మద్దతునిచ్చి వారి కున్నటువంటి సమస్యలు చెప్పడం జరిగింది అన్నారు డివైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రామ సందీప్ మాట్లాడుతు 2022 నాటికీ ఇండ్ల నిర్మాణం పూర్తి చేసి పేదలకు పంపిణి చేస్తామని హామీలు ఇచ్చి 9 సంవత్సరలు గడిచింది ఇప్పటికి అమలులకు నోచుకోలేదు ఎప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి అవాజ్ యోజన పతకం నుండి 10 లక్షలు ఇవ్వాలి రాష్ట్ర ప్రభుత్వం గృహలక్ష్మి పతకం నుండి 5 లక్షలు ఇవ్వాలని రామ సందీప్ డిమాండ్ చేస్తున్నం అని అన్నారు ఈ సర్వేలో ప్రజానాట్యమండలి నాయకులు మరియు డివైఎఫ్ఐ జిల్లా నాయకులు అదేవిధంగా ఐద్వా రంగశాయిపేట్ ఏరియా అధ్యక్షురాలు జ్యోతి మరియు శాఖ కార్యదర్శులు విజయ్ నాయక్ హరినాథ్ శ్రీనివాస్ బొంత సంపత్ రాజు సునీల్ మౌనిక రజిత మరియు సభ్యులు సోషల్ మీడియా ఎండి సైదులు పాషా పాల్గొన్నారు.



## ప్రజలకు సరైన మౌలిక వసతులు అందిచటమే మన బీఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యం

### కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ .

### ప్రేమ్ నగర్ ఏ బ్లాకులో పాదయాత్ర చేసిన కొండాపూర్ డివిజన్ గౌరవ కార్పొరేటర్ హమీద్ పటేల్

కొండాపూర్: డివిజన్ పరిధిలోని ప్రేమ్ నగర్ ఏ బ్లాకులో స్థానిక నాయకులు, ప్రజలతో కలసి కొండాపూర్ డివిజన్ కార్పొరేటర్ హమీద్ పటేల్ గారు బస్తీ పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా ప్రేమ్ నగర్ ఏ బ్లాకులో ఒక కోటి ఇరవై రెండు లక్షలు రూపాయల అంచనా వ్యయంతో జరుగుతున్న అంతర్గత రోడ్ల పనులను పర్యవేక్షించారు. ప్రతి వీధి వీధి తిరుగుతూ, నేరుగా ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలు తెలుసుకొన్నారు. గడిచిన 8 సంవత్సరాలనుండి చేసిన అభివృద్ధికి ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. కొన్ని చోట్ల మిగిలిన రోడ్లను త్వరిత గట్టిన పూర్తి చేసి, బస్తీల రూపురేఖలను మార్చి, ఆదర్శ డివిజన్ గా కొండాపూర్ డివిజన్ను మారుస్తానని అన్నారు. ప్రేమ్ నగర్ ఏ బ్లాకులో ఎత్తు మీద ఉన్న ఇళ్లకు సరైన విధంగా మంచినీటి సరఫరా జరగటం లేదని ప్రజలు కార్పొరేటర్ హమీద్ పటేల్ దృష్టికి తీసుకోని రావట జరిగింది. ఈ సందర్భంగా బస్తీలో 20 వ వీధి నుండి 25 వ వీధి వరకు ఎత్తు మీద ఉన్న ఇళ్ల ప్రాంతాన్ని పర్యవేక్షించి, ఒక వాటర్ బూస్టర్, రెండు వాటర్ వాల్స్ లను ఏర్పాటు చెయ్యాలని ఆదేశించటం వాటర్ బోర్డు అధికారులను ఆదేశించటం జరిగింది. కొన్ని వీధుల్లో కావాల్సిన వీధి దీపాల స్థంబాలు, ఎలక్ట్రికల్ స్థంబాలు గూర్చి వివరంగా తెలుసుకొని, త్వరిత గతిన చర్యలు చేపట్టి, విద్యుత్ సమస్యలు పరిష్కరించాలని సంబంధిత ఎలక్ట్రికల్ అధికారులకు కార్పొరేటర్ హమీద్ పటేల్ గారు ఆదేశించారు. కార్పొరేటర్ హమీద్ పటేల్ తో బాటుగా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సయ్యద్ ఉస్మాన్, షేక్ ఇమామ్, గిరి గౌడ్, సయ్యద్ అమీనుద్దీన్, జహీర్, షేక్ ఫరిఖ్, వహీద్ అలీ, జహంగీర్, అభి అక్షయ్ తదితరులు ఉన్నారు.


# మా స్థలాలు మాకిప్పించండి

**-సుప్రీంకోర్టు తీర్పును కూడా కేసీఆర్ అమలు చేయడం లేదు**

**-15 ఏళ్లుగా పోరాడుతూ 50 మందికిపైగా ప్రాణాలు కోల్పోయారు**

**- బండి సంజయ్ కు జేఎన్ జేహెచ్ జర్నలిస్టుల వినతి**

**-న్యాయసహాయం చేయాలని విజప్తి**



" అన్నా... మేమంతా గత పాతికేళ్లుగా జర్నలిస్టులుగా పనిచేస్తున్నాం. 17 ఏళ్ల క్రితం రాష్ట్రస్థాయిలో పనిచేస్తున్న 11 వందల మంది జర్నలిస్టులమంతా కలిసి సొసైటీ గా ఏర్పడితే అప్పటి ప్రభుత్వం నిజాంపేట, పేట్ బషీరాబాద్ లలో 70 ఎకరాల స్థలాన్ని కేటాయించారు. ఒక్కో జర్నలిస్టు అప్పు చేసి, పుస్తెలతాడు తాకట్టు పెట్టి 2 లక్షల చొప్పున అప్పటి మార్కెట్ ధర ప్రకారం సుమారు రూ.12 కోట్లను ప్రభుత్వానికి చెల్లించాం. ఈ స్థలాన్ని జర్నలిస్టులకు స్వాధీనం చేయాలని సాక్షాత్తు సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చి 9 నెలలు దాటినా ఈ ప్రభుత్వం ఇంతవరకు చర్యలు తీసుకోలేదు. ఎన్నిసార్లు ప్రభుత్వ పెద్దలను కలిసి విన్నవించిన ఫలితం లేకుండా పోయింది. ఇప్పటికే మా సొసైటీలోని దాదాపు 60 మంది జర్నలిస్టులు తనువు చాలించారు. మీరైనా మా స్థలాలను మాకు ఇప్పించండి"అంటూ జవహర్ లాల్ నెహ్రూ జర్నలిస్ట్స్ హౌజింగ్ సొసైటీ జర్నలిస్టులు బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, ఎంపీ బండి సంజయ్ కుమార్ కు మొరపెట్టుకున్నారు.

కొద్దిసేపటి క్రితం సొసైటీ సభ్యులు అశోక్ రెడ్డి, బోడపాటి శ్రీనివాసరావు, లక్ష్మణ్ తదితరులు బండి సంజయ్ ను కలిసి ఈ మేరకు వినతి పత్రం అందజేశారు. తాము ఏళ్ల తరబడి పనిచేస్తున్నా సొంత ఇల్లు లేక కిరాయి కట్టలేక ఇబ్బంది పడుతున్నామని, అనేక జర్నలిస్టుల కుటుంబాలు రోడ్డున పడ్డాయని వాపోయారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి స్థలాలు ఇప్పించాలని, అవసరమైన న్యాయ సహాయం చేయాలని కోరారు. జర్నలిస్టుల బాధలను సానుకూలంగా విన్న బండి సంజయ్ కుమార్ పూర్తిగా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అందులో భాగంగా అవసరమైన సహాయ సహకారాలు అందిస్తామని చెప్పారు. అవసరమైన న్యాయ సహాయం అందిస్తామని చెప్పారు.



## నేటినుండి వార్డు కార్యాలయాల్లో సుపరిపాలన పౌర సమస్యలకు సత్వర పరిష్కారం

### జోనల్ కమిషనర్ వి.మమత

కూకట్పల్లి: హైదరాబాద్ మహానగర పాలక సంస్థ పరిధిలో నేటి నుండి ప్రారంభం కానున్న వార్డు కార్యాలయాలను దృష్టిలో ఉంచుకుని మునిసిపల్ శాఖ మంత్రి కేటీఆర్ ఆదేశాల మేరకు మూసాపేట్ మరియు కూకట్ పల్లి సర్కిల్లలో వార్డు కార్పొరేటర్లకు, వార్డులకు సంబందించిన అధికారులతో పరిచయ కార్యక్రమాన్ని గురువారం జోనల్ కమీషనర్ అధ్యక్షతన ఏర్పాటు చేశారు. సమావేశంలో జోనల్ కమీషనర్ మాట్లాడుతూ వార్డు అధికారులందరూ కార్యాలయాలకు వచ్చిన ఫిర్యాదు దారులతో మర్యాదగా మాట్లాడి ఫిర్యాదులను స్వీకరించి సిటిజెన్ చార్జ్ లో నిర్దేశించిన సమయం లోపల పరిష్కరించాలని, సమయానికి కార్యాలయాల్లో అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అదేవిధంగా అధికారులతో వారి వార్డుకు సంబందించిన రెండు సర్కిళ్ల పరిధిలోని కార్పొరేటర్లతో పరిచయ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్లు మాట్లాడుతూ అధికార వికేంద్రీకరణలో భాగంగా పౌరుల వద్దకే పరిపాలన తీసుకెళ్లడం జరుగుతుందని మరియు పౌరుల సమస్యలను తక్షణమే పరిష్కరించి హైదరాబాద్ మహా నగరంలో పౌర సదుపాయాలు మెరుగు పరచడం జరుగుతుందని తెలియజేస్తూ, అందుకు అనుగుణంగా వివిధ శాఖలకు చెందిన వార్డు. అధికారులందరూ సమన్వయంతో పనిచేసి ఫిర్యాదులను తక్షణమే పరిష్కరించాలని కోరారు. అనంతరం ఇతర వార్డులకు సంబందించిన ఫిర్యాదు వచ్చినచో వాటిని కూడా స్వీకరించి సంబంధిత అధికారులకు పంపాలని జోనల్ కమీషనర్ వార్డు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్లను ఆదేశించారు. ఇట్టి సమావేశంలో జోనల్ కమిషనర్ వి. మమత, కూకట్ పల్లి జోన్ తో పాటు మూసాపేట్ సర్కిల్ కు సంబందించిన కార్పొరేటర్లు ఎం శ్రీనివాస రావు, శిరీషాబాబూరావు, సబిహా బేగం, కె. మహేందర్, పండాల సతీష్ గౌడ్, కూకట్ పల్లి సర్కిల్ కు సంబందించిన కార్పొరేటర్లు ముద్దం నర్సింహా యాదవ్, ఆవుల రవీందర్ రెడ్డి, జూపల్లి సత్యనారా యణ రావు, మందడి శ్రీనివాస రావుతో పాటు ఎస్ఈ చిన్నా రెడ్డి, ఉప కమిషనర్లు రవి కుమార్, రవీందర్ కుమార్, ఈఈ గోవర్ధన్, ఈఈ పద్మనాభం, సహాయ మునిసిపల్ కమీషనర్, కె. శ్రీకాంత రెడ్డి, మెడికల్ ఆఫీసర్లు సాల్మన్ రాజు, మూసాపేట్ మరియు కూకట్ పల్లి సర్కిల్ల వార్డు అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్లు సహాయ మున్సిపల్ కమీషనర్ మరియు వార్డులకు సంబంధిం చిన అసిస్టెంట్ ఇంజినీర్లు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## టిఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి రెడ్డి ఇంటి ముందు నిరసన



జూబ్లీహిల్స్ జూన్ 15 (వాయిస్ టుడే ) : జూబ్లీహిల్స్‌లో నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి ఇంటి ముందు ఎమ్మెల్యే మీద జరుగుతున్న ఐటీ దాడులకు వ్యతిరేకంగా నిరసనకు దిగిన బిఆర్ఎస్ కార్యకర్తలు.

## మంచినీటి పైప్లైన్ పనులను ప్రారంభించిన జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే



జూబ్లీహిల్స్ జోన్ 15( వాయిస్ టుడే) : ఎర్రగడ్డ డివిజన్లోని జూబ్లీహిల్స్ శాసనసభ్యులు భారత రాష్ట్ర సమితి హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు మాగంటి గోపినాథ్ ఎర్రగడ్డ డివిజన్ గోకుల్ థియేటర్ లైన్లో 8 లక్షల 60 వేల రూపాయలతో నిధులు ప్రేమ్ నగర్ లోని పది లక్షల 50 వేల రూపాయల తో మంజూరైన వాటర్ పైప్ లైన్ పనులకు శంకుస్థాపన చేసారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ డి జి ఎం వాహబ్, మేనేజర్ శ్రీనివాస్, స్తానిక కార్పొరేటర్ షహీన్ బేగం, డివిజన్ అధ్యక్షులు సంజీవ, ప్రధాన కార్యదర్శి షరీఫ్ ఖురేషి, పల్లవి యాదవ్, గంట మల్లేష్, రసూల్, శ్రవణ్, నాగరాజ్, గోవింద్, శివ కుమార్, సంతోష్ గౌడ్, రఘువీర్, శ్రీకాంత్, ఉదయ్, రవిచందర్, లలిత్, పవన్, అనిల్, నవీన్, రవికుమార్, సుధా, బాలమణి, జులేఖా, సునీత, రాజమణి, కుమారి, లక్ష్మి, రజియా, కళ్యాణి, సుజాత, ప్రవీణ పాల్గొన్నారు.

## గోవులను రక్షించండి.. మేయర్ కమిషనర్‌కు వినతిపత్రం!

పెద్దపెల్లి జిల్లా: :(వాయిస్ టుడే న్యూస్): విశ్వహిందూ పరిషత్ గోరక్ష ఆధ్వర్యంలో రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ బంగి అనిల్ కుమార్ మరియు రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సుమన్ రావు కలిసి గోమాతలను గో సంతతిని కాపాడుకోవాలని అలాగే గోవులనుఅక్రమ గోవాదశాలలను ఎత్తివేయాలి ప్రార్థన ఆలయాలలో గోవధ మరియు మాంసం విక్రయించకుండా చర్య తీసుకోవాలని గోశాలను ఏర్పాటు చేయాలనికమిషనర్ మేయర్ మేమోరాండంఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలోవిశ్వహిందూ పరిషత్ తెలంగాణ ప్రాంత గోరక్ష ప్రముఖ ఇసంపెల్లి వెంకన్న విశ్వహిందూ పరిషత్ పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు మాధవరపువెంకట్రావు పెద్దపెల్లి జిల్లా కార్యదర్శి అయోధ్య రవన్న జిల్లా మటమదిర్ ప్రముఖ పిన్నింటి శ్రీనివాస్ జిల్లా గోరక్ష ప్రముఖ మధ్యల శ్రీనివాస్ నగర సహకార దర్శి మునిగారు సంపత్ నగర బజరంగ్ దళ్ ప్రముఖ ములుకుంట్ల శ్రీనివాస్ అజయ్ అన్న తిప్పర్తి శివ దిగంబర్ పాల్గొన్నారు